జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 111 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, మంగళవారం - 30 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడవబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

అమెరికా : ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు

త్రిశంకు స్వర్గంలో యూఎస్ ఇండియన్ చిల్డ్రెన్

న్యూఢిల్లీ :అమెరికాలోని దాదాపు 2.5 లక్షల మంది పిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. చిన్నప్పటి నుంచి అమెరికాలో పెరిగినా, అక్కడే చదువుకున్నా.. నిబంధనల ప్రకారం దేశం విడిచి స్వదేశానికి వెళ్లక తప్పని పరిస్థితి వారిది. వీరిలో వేలాది మంది భారతీయ సంతతి పిల్లలున్నారు.'చిన్నప్పటి నుంచీ అమెరికాలో ఉన్నా.. ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు: త్రిశంకు స్వర్గంలో యూఎస్ ఇండియన్

2లో



హైదరాబాద్ లో మరో కొత్త వైరస్....

నోరో వైరస్ తో అప్రమత్తం

హైదరాబాద్ : కరోనా వైరస్ ప్రపంచ దేశాలను వణికించి. కరోనా మహమ్మారి వల్ల లక్షలాదిమంది మృత్యువాత పడ్డారు. అందరూ ఊపిరి పీల్చుకుంటున్న వేళ తెలంగాణ రాజధాని వాసులపై బాంబు పడ్డంత పనైంది.హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్‌పై గ్రేటర్

తిరుమల : పాలకమండలిలో కూడా నిబద్ధతతో పనిచేసే వారే ఉండాలి

తిరుమల కొండపై మార్పు మొదలైంది!

2

తిరుమల : తిరుమల కొండపై మార్పు మొదలైంది.గతంలో ఉన్న సౌకర్యాలు తిరిగి మొదలయ్యాయి. లడ్డూ దగ్గర నుండి తిరుమల కొండపై అధిక రేటుకు అమ్మే వాటర్ బాటిల్స్ వరకు అన్నింటిపై

పారి పోతున్నారు...!!ఎవరేంటి.. వాళ్లూ జారుకుంటున్నారు..!

2

విజయవాడ :ఎమ్మెల్సీ దారి పక్కదారి పడుతున్నట్లు తెలుస్తుంది. జగన్ తానొకటి తలిస్తే.. వైసీపీ నేతలు మరొకటి తలుస్తున్నారు. అధికారం పోతే పోయింది అయినా ఇంకా అప్పర్ హ్యాండ్ తమదే అన్న ధీమాతో

ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తా .!!

- అక్బరుద్దీన్ డిప్యూటీ సీఎం చేస్తానని హామీ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సంచలనం
- ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ
- ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తా
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో శనివారం చర్చ వాడివేడిగా జరిగింది. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని డిప్యూటీ సీఎంను చేస్తానని హామీ ఇచ్చారు. దాంతో సభలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌కు మెట్రో రైలును తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. నగరంలో మెట్రో ఏర్పాటు చేసింది కాంగ్రెస్

ప్రభుత్వమే. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో రైలును నిర్లక్ష్యం చేసింది. మేం హైదరాబాద్‌కు తీసుకురాగలిగాం. కానీ గత ప్రభుత్వం ఓల్డ్ సిటీకి మెట్రోను తీసుకురావడంలో పూర్తిగా విఫలమైంది. అసెంబ్లీ వేదికగా మాటిస్తున్నాను. ఈ ప్రభుత్వం గడువు ముగిసేలోగా ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొస్తాం. మెట్రోలోనే వచ్చి ఓల్డ్ సిటీలో ఓట్లు అడుగుతాం. ఒకవేళ అలా జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ తరఫున కొడంగల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయిస్తాం. కాంగ్రెస్ బీఫారమ్ మీద పోటి చేయించి, అక్బరుద్దీన్ ను గెలిపించు కుంటాం. ఆపై డిప్యూటీ సీఎంగా పదవిలో కూర్చోబెడతాం' అని వ్యాఖ్యానించారు.'బీఆర్ఎస్ దోస్తులకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఈ నాలుగేళ్లలోనే చంద్రాయణ్ గుట్టకు (ఓల్డ్ సిటీకి) మెట్రో రైలు తీసుకొస్తాం. మెట్రో రైలులో వచ్చి ఓట్లు అడిగేలా చేస్తాం. ఒకవేళ మెట్రో రైలు తీసుకురాకపోతే.. ఒకవేళ ఇష్టం అంటే, కొడంగల్ సీటు అక్బరుద్దీన్ ఒవైసీకి ఇప్పిస్తా. చాంద్రాయణ్ గుట్టలో కాదు మా దోస్త్ అక్బరుద్దీన్ కు నా బీ ఫారమ్ ఇచ్చి కొడంగల్ నుంచి పోటీ చేపిస్తాం. అక్కడ గెలిపించుకుని అసెంబ్లీలో డిప్యూటీ సీఎంగా కూర్చోబెట్టే పూర్తి బాధ్యతను నేను తీసుకుంటాను. ఇందులో ఏ సందేహం వద్దు. ఫలక్ నుమా నుంచి

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అసెంబ్లీ సాక్షిగా అందుకు ఓ షరతు సైతం పెట్టారు. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

నితీష్ డుమ్మా రాజకీయంగా పలు అనుమానాలు

న్యూఢిల్లీ : ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ ముఖ్యమైన సమావేశంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాల్గొనలేదు. ఈ సమావేశానికి బీహార్ నుండి ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి మరియు విజయ్ కుమార్ సిన్హా ప్రాతినిధ్యం వహించారు. అయితే ఈ కీలక సమావేశానికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గైర్హాజరు మిగతా..2లో

పవన్‌ను కదిలించిన తిరుపతి సమస్య

తిరుపతి ఎస్పీకి పవన్ కల్యాణ్ ఫోన్ డిప్యూటీ సీఎం ఏం చేశారంటే? అటవీ శాఖపై పవన్ కల్యాణ్ సమీక్ష

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలిస్తున్నారు. తిరుపతి నుంచి వచ్చిన ఓ సమస్య పవన్ కల్యాణ్ ను కదిలించింది. దీంతో పవన్ వెంటనే తిరుపతి ఎస్పీకి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

మంగళగిరి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్...అధికారం చేపట్టినప్పటి నుంచీ అధికారులను పరుగులు పెట్టిస్తురు. తాజాగా తన కార్యాలయానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. శనివారం ఉదయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతోపాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో మాట్లాడుతున్నారు.తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలియచేసిన సమస్య పవన్ కల్యాణ్ ను కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్స్ పై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులను, మిగతా..2లో

ఒకటో తేదీన 99 శాతం అవ్వాతాతలకు పెన్షన్ పంపిణీ

- ఏపీ సర్కార్ మరోసారి రెడీ !
- అధికారులకు సన్నాహాక ఆదేశాలు
- జారీ చేసిన సెల్ప్ సీఈవో
- వాలంటీర్లు లేకుండా పెన్షన్లు
- సచివాలయ ఉద్యోగులతోనే పంపిణీ
- ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనే అవకాశం

ఏపీ ప్రభుత్వం సామాజిక పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ఒకటో తేదీనే అందరికీ చేరిపోవాలని పక్కా ఏర్పాట్లు చేస్తోంది. ప్రజాప్రతినిధులు కూడా పాల్గొననున్నారు.

చంద్రబాబుకు టాప్ ప్రయారిటీ.. అలిగిన దీదీ..

నీతి ఆయోగ్ నుంచి వాకౌట్!

న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు 20 నిమిషాల సమయం ఇచ్చారని.. కానీ తనకు మాత్రం కేవలం ఐదు నిముషాలు మాత్రమే సమయం ఇచ్చారనీ, ఈ వివక్షకు నిరసనగా తాను సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు మమత చెప్పారు. ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నుంచి తృణమూల్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు.తఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న బీహార్ సీఎం, జేడీయూ అధినేత నితీష్ కుమార్.. ఆ సమావేశానికి రాకుండా డిప్యూటీ సీఎంలను పంపించారు. మరోవైపు.. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని ఆరోపిస్తూ ఇండియా కూటమిలోని పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల సీఎంలు నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించాయి.అయితే ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ సమావేశాలనికి హాజరయ్యారు. అయితే సమావేశం మధ్యలోనే ఆమె వాకౌట్ చేశారు. మిగతా..2లో

బాధ్యతా రాహిత్యమే ఆ మరణాలకు కారణం..

- ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్ లోకి పోటెత్తిన వరద
- నీట మునిగి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందడంపై రాహుల్ స్పందన
- ఇది వ్యవస్థల వైఫల్యం అని వ్యాఖ్య

ఢిల్లీ: ఢిల్లీలో భారీ వర్షాలతో ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్ లోకి వరద పోటెత్తి.. ముగ్గురు చనిపోయిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యమే ఈ దారుణానికి కారణమని ఆయన పేర్కొన్నారు. పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక,

పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీలో పలు ప్రభుత్వ పథకాలకు కూటమి ప్రభుత్వం పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లకు అభినందనలు తెలియజేశారు. స్ఫూర్తి ప్రదాతల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టడం హర్షణీయం అని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. "విద్యాశాఖ అమలు చేసే పథకాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, డాక్టర్ అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల పేర్లు పెట్టడాన్ని స్వాగతించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి ధన్యవాదాలు. ఆ పేర్లు ప్రతిపాదించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారికి అభినందనలు" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

ఇది హిస్టారికల్ మెడల్... పారిస్ ఒలింపిక్స్ లో మను బాకర్ ఘనతపై ప్రధాని మోదీ స్పందన

పారిస్ ఒలింపిక్స్ లో భారత్ బోణీ

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ అంశంలో మను బాకర్ కు కాంస్యం

అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ

ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం లభించింది. అది కూడా చరిత్రలో నిలిచిపోయేలా పతకం దక్కింది. మహిళా షూటర్ మను బాకర్

అమెరికా : ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు

మొదటి పేజి తరువాయి

చిల్డ్రెన్'చిన్నప్పటి నుంచీ అమెరికాలో ఉన్నా.. ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు: త్రిశంకు స్వర్గంలో యూఎస్ ఇండియన్ చిల్డ్రెన్అధికారిక గణాంకాల ప్రకారం.. అమెరికాలో దాదాపు 2.5 లక్షల మంది పిల్లల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లుగా ఉంది. వారిలో వేలాది మంది భారతీయ కుటుంబాలకు చెందినవారు ఉన్నారు. వారి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోకుండా, రిపబ్లికన్, డెమొక్రాట్ పార్టీల నాయకులు బ్లేమ్ గేమ్ ఆడుతున్నారు.వివరాల్లోకి వెళితే, అమెరికాలోకి చిన్న వయస్సులో తల్లిదండ్రులతో కలిసి వచ్చి, అక్కడే పెరిగి, అక్కడే చదువుకుని, తాము కూడా అమెరికన్లమే అని భావించే 2.5 లక్షల మంది పిల్లలను, మీది అమెరికా కాదు, మీరు మీ స్వదేశం వెళ్లాల్సిందే అని అమెరికా చట్టాల్లోని నిబంధనలు చెబుతున్నాయి. చట్టబద్ధమైన వలసదారులు అంటే టెంపరరీ వర్క్ వీసాపై అమెరికాకు వచ్చేవారు తమతో పాటు పిల్లలను డిపెండెంట్ లుగా తీసుకువస్తారు. అక్కడే వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తారు. అయితే, అమెరికా చట్టాల ప్రకారం, ఆ పిల్లలకు 21 ఏళ్లు నిండగానే, వారికి డిపెండెంట్ హోదా ముగుస్తుంది. అంటే, వారు డిపెండెంట్లు గా అమెరికాలో నివసించడానికి అర్హత కోల్పోతారు. 21 ఏళ్లు నిండిన తర్వాత వారిని యునైటెడ్ స్టేట్స్ నుండి బహిష్కరించబడే ప్రమాదం ఉంది.యూఎస్ లో ఈ సమస్యను 'ఏజింగ్ ఔట్' అంటున్నారు. ఈ పిల్లలనే 'డాక్యుమెంటెడ్ డ్రీమర్స్' అంటున్నారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టాలు- ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ (ఐఎన్ఏ)- పిల్లలు 21 ఏళ్లు వచ్చేసరికి, ఒకవేళ, అప్పటికీ వారి తల్లిదండ్రులు శాశ్వత నివాస హోదాను పొందకపోతే, ఆ పిల్లలు అమెరికాను విడిచిపెట్టాలని నిర్దేశిస్తున్నాయి. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఎపి) సర్వే నవంబర్ 2023 ప్రకారం, డిపెండెంట్లతో సహా 12 లక్షలకు పైగా భారతీయులు ఈబీ -1, ఈబీ -2, ఈబీ -3 వీసా కేటగిరీలలో గ్రీన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు.గ్రీన్ కార్డ్ కోసం అర్హులైన చాలా మంది దశాబ్దాల తరబడి ఎదురు చూసే పరిస్థితి రావడానికి రిపబ్లికన్ లు కారణమని డెమొక్రాటిక్ పార్టీ విమర్శిస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి ఉద్దేశించిన ద్వైపాక్షిక ఒప్పందాన్ని వారు రెండుసార్లు తిరస్కరించారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియరీ విమర్శించారు. ఈ డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ ను క్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని బైడెన్ అడ్మినిస్ట్రేషన్ ను సెనేటర్ అలెక్స్ పాడిల్లా నేతృత్వంలోని 43 మంది చట్టసభ సభ్యుల బృందం కోరింది.ఇదిలావుండగా, భావోద్వేగ, ఆచరణాత్మక ఇబ్బందులను ఎత్తిచూపుతూ ఈ డాక్యుమెంటెడ్ డ్రీమర్ల వ్యక్తిగత కథనాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. భారత సంతతికి చెందిన పాడ్ కాస్టర్ ద్వారకేష్ పటేల్ తన అనుభవాన్ని ఎక్స్ లో పంచుకున్నారు. తన కుటుంబం ఎదుర్కొంటున్న ఆందోళనను వివరించారు. పటేల్ 8 సంవత్సరాల వయస్సులో అతని కుటుంబం అమెరికాకు వెళ్లింది. కాని అతని తండ్రి ఇప్పటికీ హెచ్ 1 బీ వీసాపైనే ఉన్నారు. పటేల్ కు 21 ఏళ్లు వచ్చేనాటికి కూడా ఇంకా గ్రీన్ కార్డు పొందలేదు. దాంతో, పటేల్ కు ఒకవేళ హెచ్ 1 బీ వీసా రాకపోతే, అతడు భారత్ కు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హైదరాబాద్ లో మరో కొత్త వైరస్....

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నగరవాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగరవాసులకు సూచనలు చేసింది.నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం,వాంతులు,విరేచనాలు,నీరసం,కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది.ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్‌పురా,మలక్ పేట, డబీర్‌పురా,పురానాహవేలీ, మొఘల్‌పురలతో పాటు పలు ప్రాంతాల్లో నమోదయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.ఇంటిని,పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి.

ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తా .!!

మొదటి పేజి తరువాయి

చాంద్రాయణ్ గుట్ట వరకు రూ.2675 కోట్లు ఖర్చు పెట్టి మెట్రో రైలు పూర్తి చేస్తాం. భూ సేకరణ ప్రక్రియ సైతం జరుగుతోంది. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

నితీష్ డుమ్మా రాజకీయంగా పలు అనుమానాలు

మొదటి పేజి తరువాయి

కావడానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకాకుండా నితీష్ కుమార్ తప్పించుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరుకాలేదు. బీహార్ నుండి అప్పటి ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించారు. ఈసారి కూడా ఉప ముఖ్యమంత్రులిద్దరూ సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్లారని జేడీయూ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ తెలిపారు.బీహార్‌కు చెందిన నలుగురు కేంద్ర మంత్రులు కూడా కమిషన్‌లో సభ్యులుగా ఉన్నారు. ఇకపోతే ఈ సమావేశానికి నితీష్ కుమార్ హాజరుకాకపోవడానికి గల కారణాలపై రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేయడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం. కమిషన్ తొమ్మిదో పాలక మండలి సమావేశంలో 'అభివృద్ధి చెందిన భారతదేశంఏ2047' పత్రంపై వివరంగా చర్చించారు. నీతి ఆయోగ్ ఛైర్మన్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని అభివృద్ధి చెందిన భారతదేశం కోసం తమ ఆలోచనలను పంచుకున్నారు.నితీష్ కుమార్ గైర్హాజరు అవ్వడం మరీ ముఖ్యంగా మమతా బెనర్జీ సమావేశానికి హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే మమతా బెనర్జీ సమావేశం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో మాట్లాడేందుకు తగిన అవకాశం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై తన వ్యతిరేకతను వ్యక్తం చేయడానికి ప్రయత్నించానని, అయితే తనకు 5 నిమిషాలు మాత్రమే ఇచ్చారని, ఇతరులు 10-20 నిమిషాలు మాట్లాడారని ఆమె అన్నారు. ఈ పరిస్థితిని అవమానకరంగా అభివర్ణించిన మమత, ఇది బెంగాల్‌కే కాకుండా అన్ని ప్రాంతీయ పార్టీలకు అవమానకరమని అన్నారు.

పారి పోతున్నారు...!!ఎవరేంటి..

వాళ్లూ జారుకుంటున్నారు..!

మొదటి పేజి తరువాయి

జగన్ ఉంటే అది కూడా జరిగేలా కనిపించడం లేదు. ఇప్పటిదాకా ఎమ్మెల్యేలు పార్టీ మారతారని, వాళ్లను కాపాడుకోవడం ఎలా అని జగన్ లెక్కలు వేసుకుంటోంటే.. అధికార పార్టీ మాత్రం అటు నుంచి నరుక్కుంటూ వస్తున్నట్టు కనిపిస్తోంది. శాసన సభలో కావాల్సినంత బలం ఉండటంతో.. కేవలం మండలిపైనే దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల అనంతరం వైసీపీ నుంచి వలసలు మొదలు అవుతాయని ప్రచారం జరుగుతోన్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. మండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం మంత్రి లోకేష్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆమె ఒకటి రెండు రోజుల్లో టీడీపీలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఢిల్లీ నుంచి చంద్రబాబు తిరిగి వచ్చాక ఆయన సమక్షంలోనే జకియా ఖానం టీడీపీలో చేరుతారని అంటున్నారు. కొద్ది రోజులుగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కానీ, కూటమి పార్టీల నుంచి ముఖ్యంగా టీడీపీ, జనసేన నుంచి పాజిటివ్ రెస్పాన్స్ లేకపోవడంతో వారంతా సైలెంట్ అయ్యారు. అయితే, గత కొద్ది రోజులుగా మంత్రి,ఎమ్మెల్యేలతో వరుసగా భేటీ అవుతోన్న మండలి డిప్యూటీ చైర్మన్ తాజాగా లోకేష్ ను కలవడంతో ఆమె టీడీపీలో చేరిక దాదాపు కన్ఫాం అయినట్టేననే టాక్ నడుస్తోంది. మండలిలో వైసీపీకి పూర్తి మెజార్టీతో ఉండటంతో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టాలని జగన్ భావించారు. ఈమేరకు ఏనాడూ ఎమ్మెల్సీలను పెద్దగా పట్టించుకోని జగన్..ఎన్నికల్లో ఓటమి తర్వాత మొదటిసారి వారితో భేటీ అయి..హితబోధ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ఎమ్మెల్సీలను నెత్తిన పెట్టుకోవడానికి ఆయన స్వీయ రాజకీయ ప్రయోజనాలే కారణమని ఎమ్మెల్సీలు తమ సన్నిహిత నేతల వద్ద అభిప్రాయపడినట్లు తెలిసింది. పైగా.. మండలిలో కూటమి సర్కార్ తీసుకొచ్చే కీలక బిల్లులను అడ్డుకోవాలని జగన్ చెబుతున్నారు. జగన్ సూచన మేరకు వ్యవహరిస్తే ఎమ్మెల్సీలు తమ క్రెడిబులిటీ దెబ్బతింటుందని భావిస్తున్నారు. దీంతో రాజకీయ భవిష్యత్, ఏపీ ప్రయోజనాల కోసం వైసీపీకి గుడ్ బై చెప్పడమే సరైందని పలువురు ఎమ్మెల్సీలు ఓ అభిప్రాయానికి వస్తున్నారు. జకియా ఖానం చేరిక పూర్తి కాగానే మరికొంతమంది ఎమ్మెల్సీలు సైకిల్ ఎక్కేందుకు రెడీ అవుతారని అంటున్నారు.

చంద్రబాబుకు టాప్ ప్రయారిటీ.. అలిగిన దీదీ..

మొదటి పేజి తరువాయి

వాకౌట్ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో తనకు మాట్లాడే అవకాశం ఇచ్చినట్లే ఇచ్చి మైక్ కట్ చేశారనీ ఆరోపించారు. తమ రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి తాను మాట్లాడటం ప్రారంభించగానే.. తన మైక్ ఆఫ్ చేశారని ఆమె ఆరోపించారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పశ్చిమ బెంగాల్‌పై వివక్ష చూపారని.. రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ తాను మాట్లాడగానే తన మైక్ ఆపేసి.. మాట్లాడకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు.సమావేశంలో పాల్గొన్న మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు తనకు తగిన సమయం ఇవ్వకుండా అవమానించారనీ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు 20 నిమిషాల సమయం ఇచ్చారని.. కానీ తనకు మాత్రం కేవలం ఐదు నిముషాలు మాత్రమే సమయం ఇచ్చారనీ, ఈ వివక్షకు నిరసనగా తాను సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు మమత చెప్పారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ తాను నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని మమత శపథం చేశారు. అయితే మమతా బెనర్జీ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్ సమావేశాన్ని ఒక వేదికగా చేసుకున్నారని పేర్కొంది.

పవన్‌ను కదిలించిన తిరుపతి సమస్య

యువతులను, మహిళలను వేధిస్తున్నారని... వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్ లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆ యువకులు వివరాలు, బైక్స్ పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. గతంలో ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే... రోడ్డుపైకి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు తెలిపారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్సైను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో ఫోన్ లో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఆడ పిల్లలను, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగిన చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ తెలిపారు.ఏనుగుల బారి నుంచి ప్రజల్ని, పంటల్ని కాపాడేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం అటవీశాఖ ఉన్నతాధికారులతో అరణ్య భవన్ ఆయన సమీక్ష నిర్వహించారు. ఏనుగుల వల్ల పంటలు ధ్వంసంపై అటవీశాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో పవన్ చర్చించారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లో ఏనుగుల గుంపులు పంటలను ధ్వంసం చేయడం, జనావాసాల్లోకి ప్రవేశించి దాడులు చేస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. ఏనుగుల సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల రైతులు, ప్రజల నుంచి ఏనుగుల సమస్యపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని పవన్ అన్నారు. ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపేందుకు అటవీశాఖ వద్ద కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు డిప్యూటీ సీఎంకు తెలియజేశారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు సంఖ్య ఎక్కువగా ఉందని, వాటిని తీసుకురా గలిగితే ఈ ఏనుగుల సమస్య నివారించవచ్చన్నారు. తానే స్వయంగా కర్ణాటక ప్రభుత్వంతో కుంకీ ఏనుగుల విషయం మాట్లాడతానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

ఒకటో తేదీన 99 శాతం అవ్వాతాతలకు పెన్షన్ పంపిణీ

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక పెన్షన్లను ఒకటో తేదీ ఉదయమే పంపిణీ చేయనున్నారు. ఆగస్టు నెల 1వ తేదీ ఉదయం ఆరు గంటలకే పింఛన్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే సిబ్బందికి విధి విధానాలు, ముందుగాతీ సుకోవాల్సిన చర్యల గురించి ఆదేశాలు పంపించారు. పింఛన్ పంపిణీలో నిబంధనలను ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరికాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉండే పింఛన్ లబ్దిదారులంతా కూడా ఆగస్టు ఒకటో తేదీ నాటికి స్వగ్రామంలో అందుబాటులో ఉంటే మంచిదని అధికారులు సమాచారం పంపారు. సెర్ప్ సీఈఓ జీ వీరపాండియన్ ఉద్యోగులకు కీలక సూచనలు జారీ చేశారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేయాలని ఆయన జారీ చేసిన ఆదేశాల్లో తెలిపారు. మొదటి రోజే 99 శాతం పంపిణీ పూర్తి కావాలని టార్గెట్ పెట్టుకున్నామని సాంకేతిక లోపం ఏదైనా వచ్చి పింఛన్ పంపిణీ ఆలస్యమైతే తర్వాత రోజు పూర్తి చేయాలన్నారు. గ్రామ , వార్డు సచివలాయాల వారీగా పెన్షన్ నిధులు అధికారుల ఖాతాల్లో ఇప్పటికే జమ చేశారు. ఆలస్యం లేకుండా ముందు రోజునే బ్యాంకుల నుంచి తీసుకోవాలని సూచించారు.పించన్ల పంపిణీని ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా తీసుకుంది. గతంలో వాలంటీర్లు పంపిణీ చేసేవారు. అనేక సమస్యలు వచ్చేవి. ఇప్పుడు వాలంటీర్లు లేకుండానే పంపిణీ చేస్తున్నారు.వాలంటీర్ వ్యవస్థ లేకపోయినా ఎటువంటి నష్టం ఉండదు అని చెప్పడానికే మొదటి నెల పించన్లు పంపిణీ చేశామని చంద్రబాబు స్వయంగా చెప్పారు. ఎన్నికల సమయంలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయకుండా.. అనేక మంది వృద్ధులకు కారణమయ్యారని ఆరోపిస్తున్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో కొత్త నిబంధనల ద్వారా ప్రతి లబ్దిదారు లాభపడతారు. పింఛన్ పక్కాగా అందుతుంది. అనర్హులైన లబ్దిదారులు వివరాలు బయటపడుతున్నాయి. గతంలో వైసీపీ నేతలు అర్హత లేకపోయినా పించన్లు తీసుకుని వాలంటీర్లతో కుమ్మక్కయి డబ్బులు దోచేసుకున్నారని అంటున్నారు. ఇలాంటి వారు మొదటి విడతలో కొంత మంది బయటపడ్డారు. ఈ సారి మరికొంత మంది బయటపడే అవకాశం ఉంది. మొత్తంగా ఏపీ వృద్ధుల పెన్షన్లు మాత్రం ప్రతి నెలా ఒకటో తేదీన పండుగల పంపిణీ చేస్తున్నారు. ఈ సారి కూడా ప్రతినిధులు పాల్గొనాలని చంద్రబాబు సూచించారు.

తిరుమల : పాలకమండలిలో కూడా నిబద్ధతతో పనిచేసే వారే ఉండాలి

కొత్త ఈవో ఫోకస్ చేశారు. వ్యాపారులను పిలిచి నిబంధనలు ఏంటో అవి పాటించకుంటే పర్యవసనాలేంటో విశదీకరించారు. అవినీతి అధికారులపై వేటు పడటం మొదలైంది. నాణ్యతపై ఫోకస్ పెరిగింది. అంతేందుకు తిరుమల శ్రీవారి ప్రసాదాలకు సప్లై చేసే వస్తువుల నాణ్యత కూడా పెరిగింది. ఈవో భక్తులతో నేరుగా మాట్లాడుతున్నారు. సౌకర్యాల గురించి ఆరా తీస్తున్నారు. ఫలితంగా ఒక్కొక్కటిగా మార్పులు కనిపి స్తున్నాయి. త్వరలో రాబోయే పాలకమండలిలో కూడా నిబద్ధతతో పనిచేసే వారే ఉంటారంటున్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు సరసమైన ధరలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ఆహారాన్ని అందించడమే టీటీడీ లక్ష్యమని ఈవో జె. శ్యామలరావు చెబుతున్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఫుడ్ సేఫ్టీ విభాగం, అన్నప్రసాదం సిబ్బందికి, పెద్ద మరియు జనతా క్యాంటీన్‌ల నిర్వాహకులకు త్వరలో శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ సర్కార్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో తిరుమల పవిత్రతకు భగం వాటిల్లింది. తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తులకు జగన్ పాలనలో కనీస సౌకర్యాలు కూడా కరవయ్యాయి. అంతే కాకుండా తిరుమలేశు ని దర్శనాన్ని కూడా క్లిష్టతరం చేసేలా నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో కూడా రాజకీయాలు జొప్పించి తిరుమల పవిత్రతను మంటగలిపేలా కొండపై నానా రకాల అరాచకాలకూ పాల్పడ్డారు.దీంతో దేశ విదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు నానా ఇబ్బందులూ పడ్డారు. అన్న ప్రసాదం నాణ్యత నుంచి, కొండపై పరిశుభ్రత వరకూ ప్రతి విషయంలోనూ ప్రమాణాలకు తిలోదకాలిచ్చేశారు. తిరుమలకు భక్తులు రావద్దు అనే వరకూ జగన్ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం తెగించేసింది. భక్తుల రద్దీ అధికంగా ఉంది, సౌకర్యాలు కల్పించలేం. రద్దీ తగ్గే వరకూ భక్తులు తిరుమల యాత్రను వాయిదా వేసుకోవడం మేలు అని ప్రకటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక కొండపై అన్యమత ప్రచారం, అన్యమతస్థులకు టీటీడీలో కొలువులు ఇలా అన్ని రకాలుగానూ నింబంధనలకు తిలోదకాలిచ్చేశారు. ఒకరిద్దరి కనుసన్నలలోనే తిరుమలలో అంతా జరిగేది. చివరాఖరికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా కూడా తిరుమలేశుడిని నల్లరాతితో పోల్చిన వ్యక్తినే నియమించారు.తిరుమలేశునికి భక్తులు సమర్పించిన కానుకల సొమ్మును కూడా తమ రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడానికి వీలుగా నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఇప్పుడు తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టారు. ఏళ్ల తరబడి అక్కడే ఉంటూ కొండపై అరాచకాలన్నిటికీ ఊతం ఇచ్చిన ఈవో ధర్మారెడ్డికి ఉద్వాసన పలికారు. అలాగే ఆయనకు వంత పాడి అక్రమాలు, అన్యాయాలకు పాల్పడిన అధికారులనూ బదిలీ చేశారు. ధర్మారెడ్డి స్థానంలో వచ్చిన ఈవో శ్యామలరావు.. తిరుమల ప్రక్షాళనపై దృష్టి సారించారు.తిరుమల లడ్డూ నాణ్యత తగ్గిపోవడానికి కారణమేమిటి? క్యూలైన్లో భక్తులకు అందించే అన్న ప్రసాదాన్ని ఆపివేయడానికి కారణమేంటి? అలాగే వృద్ధులకు, తల్లులకు వెయిటింగ్ కంపార్టుమెంట్ లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలు సరఫరా చేసే విధానానికి కూడా తిలోదకాలిచ్చేశారు.ఇలా గతంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు గతంలో ఉన్న సౌకర్యాలన్నిటినీ ఆపివేశారు.కొత్తగా వచ్చిన ఈవో వీటిపై దృష్టి పెట్టారు. ముందుగా శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. నిత్యం ఆకస్మిక తనిఖీలు, రివ్యూలు, హెచ్చరికలతో పరిస్థితిని గాడిలోకి తీసుకువచ్చారు. ఫలితంగా టీటీడీలో మార్పు మొదలైంది.

ఇది హిస్టారికల్ మెడల్... పారిస్ ఒలింపిక్స్ లో

మను బాకర్ ఘనతపై ప్రధాని మోదీ స్పందన

ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం లభించింది. అది కూడా చరిత్రలో నిలిచిపోయేలా పతకం దక్కింది. మహిళా షూటర్ మను బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ అంశంలో కాంస్యం సాధించింది. ఇప్పటివరకు ఒలింపిక్ మహిళల షూటింగ్ అంశంలో భారత్ కు లభించిన తొలి పతకం ఇదే. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మను బాకర్ సాధించిన కాంస్యం చారిత్రాత్మకమైన పతకం అని అభివర్ణించారు. "పారిస్ ఒలింపిక్స్ లో మొట్టమొదటి పతకం అందించావు... వెల్ డన్ మను బాకర్. కాంస్యం గెలిచినందుకు కంగ్రాచ్యులేషన్స్. ఈ పతకం ఎంతో ప్రత్యేకం... ఎందుకంటే ఒలింపిక్స్ లో ఇప్పటివరకు భారత్ కు షూటింగ్ కేటగిరిలో పతకం అందించిన తొలి మహిళగా మను బాకర్ అవతరించింది... నిజంగా ఇది అద్భుతమైన ఘనత" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

బాధ్యతా రాహిత్యమే ఆ మరణాలకు కారణం..

భద్రత లేని నిర్మాణం వల్ల సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. మృతి చెందిన ముగ్గురు అభ్యర్థుల కుటుంబాలకు రాహుల్ సానుభూతి తెలిపారు. దీనిపై తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.

సురక్షితంగా జీవించడం అందరి హక్కు

'ఢిల్లీలోని ఓ భవనం బేస్ మెంట్‌లోకి వరద నీరు చేరి.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం దురదృష్టకరం. కొన్ని రోజుల క్రితం వర్షాల వల్ల కరెంట్ షాక్ కు గురై ఒక విద్యార్థి మృతి చెందాడు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యమే. సంస్థల బాధ్యతా రాహిత్యం వల్ల సాధారణ ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సురక్షితంగా జీవించడం దేశంలోని ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత' అని రాహుల్ పేర్కొన్నారు.

మీరు చేసిన ట్వీట్ చంద్రబాబు నుంచి వచ్చిందా?

పక్క రాష్ట్రంలోని ఏజెంట్ నుంచా...?

అమరావతి: ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లనని చెప్పే జగన్ ఎమ్మెల్యే పదవికి అర్హుడు కాదని.. వెంటనే రాజీనామా చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన విమర్శలపై వైసీపీ ఘాటుగా స్పందించింది. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతి క్షణం ఆలోచించే వారికి మధ్య చాలా తేడా ఉంటుందని తెలిపింది. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టింది. మీ మాటలు చూస్తే జగన్ మీద ద్వేషమే కనిపిస్తోంది తప్ప.. ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదని షర్మిలపై వైసీపీ పార్టీ మండిపడింది. ప్రతిపక్షంలో ఉండి మరో ప్రతిపక్షాన్ని తిడుతున్నారంటే చంద్రబాబుకు మద్దతు పలకడమే మీ అజెండా అని అర్థమవుతుందని విమర్శించింది. దివంగత నేత వైఎస్సార్ విగ్రహాలు కాల్చేస్తుంటే ఎప్పుడైనా నోరు విప్పారా అని ప్రశ్నించింది. పావురాల గుట్టలో పావుమైపోయాడని వైఎస్సార్ మరణాన్ని అవహేళన చేసిన వారితో మీరు కలిసి నడవడం లేదా అని మండిపడింది. తెలంగాణలో పుట్టా.. తెలంగా

వరద బాధితులకునిత్యవసర సరుకులను పంపిణీ చేసిన గుండాల స్థానిక ప్రజా ప్రతినిధులు

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.

ఎట్టపాక **జూలై 29 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలోని పాత గుండాల గ్రామంలో అంగన్వాడి కార్యాలయంలో వరద బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యవసర సరుకులను, గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పంచడం జరిగింది. గుండాల గ్రామంలో నివసిస్తున్న 113 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి ప్రభుత్వం 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక లీటర్ వంటనూనె ప్యాకెట్ ను ఇవ్వగా ఈ నిత్యవసర సరుకులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రతి లబ్ధిదారునికి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర, అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సచివాలయ పోలీస్ శాంతి, మరియు సచివాలయ సిబ్బంది స్థానిక లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

కొత్తగాడి ఉన్నత పాఠశాల 2003- 2004

పూర్వ విద్యార్థుల సమ్మేళనం...!!

వికారాబాద్ జిల్లా **జూలై 29 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మున్సిపల్ కొత్తగాడిలోని ఓ పంక్షన్ హలులో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కొత్తగాడి ఉన్నత పాఠశాలలో 2003-04 జ్ఞాపకాలను అప్పటి టెన్త్ క్లాస్‌లో వీరు చేసిన అల్లరి చేష్టలను, ఉపాధ్యాయులతో కలసిన, అప్పటి ఆట,పాటలను వారు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకరితో ఒకరు చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు ఆలింగనం చేసుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు,చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించి ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి పిలిచి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూప్రస్తుత సమాజంలో నైతిక విలువలు,సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తమ పిల్లల చదువుపై ఒత్తిడీ చేపట్టవద్దని అభిప్రాయం మేరకే ముందుకు సాగితే విజయం తధ్యమని చెప్పారు. వివిధ స్థాయిల్లో అందరూ పనిచేస్తున్నప్పటికీ 20 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం శుభపరిణామం అని అన్నారు.విద్యార్థులందరూ ఒక చారిటీని ఏర్పాటు చేసు కొని సమాజసేవగా సహాయం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నరసింహులు, ఖాజపాషా, స్వరూప, కిష్టయ్య, బురాన్,ఆనాటి పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ గోపాలరావు ఆధ్వర్యంలో ఎంపీపీ స్కూల్ నందు శుభదినం భోజనం కార్యక్రమం జరిగింది



టి నరసాపురం**జూలై 29 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి. నరసాపురం మండలం మక్కిన వారి గూడెం స్కూల్ నందు తిధి శుభదినం భోజనం అనే కార్యక్రమానికి జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ గోపాలరావు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గోపాలరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు పాఠశాలకు ఏ అవసరం వచ్చినా సర్పంచ్ గాముందుండి అన్ని పనులు చేస్తున్నానని ఆయన అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడే భోజనం చేశారు, చికెన్ బిర్యాని చిక్కీలు వైట్ రైస్ సాంబారు స్వీటు పిల్లలకు అందజేశారు హెచ్ఎం అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లంటి వెంకటేశ్వరావు చేతుల మీదుగా బహుమతులు ఇచ్చారు స్కూల్ స్పోర్ట్స్ డే కాబట్టి యూనిఫాం బెల్టులు షూస్ సాక్సులు అందజేశారు, టి సి ఎం ప్రదర్శన కార్యక్రమం జరిగింది, ప్రధానోపాధ్యాయులు మధుబాబు, శోభారాణి, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

పొన్నూరులో సమస్యల పరిష్కార వేదికకు 10 అర్జీలు.

పొన్నూరు**జూలై 29 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 10 అర్జీలు అందినట్లు ఇన్చార్జి తహసిల్దారు ప్రశాంతి తెలిపారు. రెవిన్యూ- 4, ఎంపీడీవో-1, ఇరిగేషన్-1 సి ఎస్ డి టి- 1, పొన్నూరు మున్సిపాలిటీ సంబంధించి -2, విద్యాశాఖ-1 అర్జీలు అందినట్లు ఆమె పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.

రోడ్డు ప్రయాణం నిత్యం నరకమే..

పొన్నూరు **జూలై 29 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎస్ పి పి రోడ్డు నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది. వేళ్ళ పాళ్ళ లేకుండా ఈ రహదారిలో పెద్ద పెద్ద వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ట్రాఫిక్ జామ్ వలన నిత్యం వందలాదిమంది వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం తో ఈ రహదారి ప్రయాణం నిత్యం నరకప్రాయంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

పోచమ్మ ఆలయానికి బోనం సమర్పిస్తున్న పులుసుమామిడి చిన్నారి...నిత్యశ్రీ హాసిని ...!!

కనుల పండుగగా బోనలు...!!

వికారాబాద్ **జూలై 29 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిని గ్రామంలో సోమవారం చిన్నారి పులుసుమామిడి నిత్యశ్రీ హాసిని తల్లిదండ్రులు మంజుల రవీందర్ వారి ఆశీస్సులతో అమ్మవారికి బోనాలను సమర్పిస్తున్నారు మొక్కుకు నేనేం తక్కువ అంటూ పోచమ్మ మందిరానికి బోనం ఎత్తుకొని బయలుదేరిన చిన్నారిని గ్రామస్తులంతా ఆదర్శంగా నిలువెల్ల నెత్తిన బోనాలు ఎత్తుకొని బయలుదేరుతున్న చిన్నారి నిత్యశ్రీ ని ఆదర్శంగా తీసుకోవాలని.దేవతలు,అమ్మవారి బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. శివసత్తుల పునకాలు, పోతురాజుల విన్యాసాలతో ఆలయాలు హోరెత్తాయి.బోనం అంటే భోజనం అని.. గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని వేడుకుంటూ గ్రామదేవతలకు శాస్త్రోక్త పూజలు చేసుకుని మేళతాళాలు డప్పుచప్పుళ్లతో అమ్మవారికి సమర్పించే బోనం ఏంతో పవిత్రమని గ్రామ ప్రజల ప్రగాఢ విశ్వాసం. వర్షం పడుతున్న లెక్కచేయకుండా మేళ తాళాల మధ్య మహిళలు బోనాలు, సాక తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు,ఆడపడుచులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

చించల్పేట్ గ్రామంలో సాయి బద్రి రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభించిన...!!

చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేనా బీమ్ భారత్...!!

వికారాబాద్ జిల్లా **జూలై 29 జనం రిపోర్టర్ :** నవాబ్ పేట మండలం చించల్ పెట్ గ్రామానికి చెందిన మల్క వోలు సాయి నూతనంగా ఏర్పాటు చేసిన సాయి బద్రి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవం కి ముఖ్య అతిథిగా హాజరై చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ ప్రారంభించారు. మరియు వీరితో పాటు పాల్గొన్న నవాబ్ పేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పాండు రంగా రెడ్డి మరియు దతాపూర్ అశోక్, చించల్పేట్ కాంగ్రెస్ నాయకులు ముబారక్పూర్ గోవింద్ రెడ్డి, ముబారక్పూర్ వెంకటరెడ్డి, నాంచారి రాజిరెడ్డి, దాతపురం రవీందర్ రెడ్డి, అత్తాపురం నర్సింలు,పలుగుట్ట బీరయ్య, పలుగుట్ట యాదయ్య,పలుగుట్ట శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.....

"ఉపాధి కోల్పోయిన కార్మికులకు కంపెనీ యజమాన్యం నుంచి పరిహారం ఇప్పించిన"

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

కుత్బుల్లాపూర్ **జూలై 29 జనం రిపోర్టర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ ఇండస్ట్రీ ఏరియా "మాస్క్ ఎంటర్ ప్రైజెస్"కంపెనీలో నవీన్ కుమార్ రెడ్డి, రవి, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... కంపెనీ యజమాన్యం కార్మికులకు ఇద్దరికీ చెప్పకుండా డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... కార్మికులకు రావలసిన వేతనం ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ పంపించేవారు, కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి కార్మికులకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, మాస్క్ ఎంటర్ ప్రైజెస్, కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో కార్మికులకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికుల ఇద్దరికీ రావాల్సిన వేతనం నవీన్ కుమార్ రెడ్డికి 1,14,000 వేలు, రవికి 48000 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికులు నవీన్ కుమార్ రెడ్డి,రవి మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

రామగుండం నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన సమతా సైనికులు...

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :**ఇటీవల రామగుండం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ ను సోమవారం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ ఎన్టీపీసీ కమిటీ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐని శాలువాతో సన్మానించి, స్వీట్ బాక్స్ తోపాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దుర్గం నగేష్ మాట్లాడుతూ. సమతా సైనిక్ దళ్ సంస్థను డాక్టర్ అంబేద్కర్ స్థాపించారని, వారి ఆశయాల సాధన కోసం, భారత రాజ్యాంగ రక్షణ కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ను స్థాపించి పేదలకు విద్య, వైద్యం మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండంలో కొంతమంది యువత మద్యం-మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని కోరారు. రామగుండంలో జరిగే కొన్ని నేరాలను అదుపు చేయాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముదిమడుగుల సురేష్, చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధరవేని మధు, దోడ్డే శ్రీనివాస్ వర్మ, జుమ్మిడి అశోక్, శాంతి కుమార్, చందనగిరి కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతు సాయిరాం సేవలు అమోఘం

బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు కళింగ సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు బూడుమూరు శ్రీరామమూర్తి

జూలై 29 జనం రిపోర్టర్ : ఏపీఎన్జీవో జిల్లా శాఖ అధ్యక్షులు హనుమంతు సాయిరాం సేవలు అమోఘమని బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కళింగ సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర శాఖ గౌరవ అధ్యక్షులు బూడుమూరు శ్రీరామమూర్తిలు పేర్కొన్నారు. ఇటీవల హనుమంతు సాయిరాంకు సూపరింటెండెంటుగా పదోన్నతి రావడంపై వారు సోమవారం సాయిరాం ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో వారు మాట్లాడారు. సాయిరాం నిబద్ధత కలిగిన ఉద్యోగిగా, సేవాతత్పరులని సూర్యారావు పేర్కొన్నారు. శ్రీరామమూర్తి మాట్లాడుతూ సాయిరాం ఉద్యోగసంఘాల నాయకునిగా అహర్నిశలు ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారన్నారు. శ్రీకాకుళం ప్రజల హృదయాలలో హనుమంతు సాయిరాం కు ప్రత్యేక స్థానం వుందన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులతో, రాష్ట్ర సంఘ సభ్యులతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి సాయిరాం అని, ఆయన ఆదర్శప్రాయుడని, మార్గనిర్దేశకులని శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు

రేపల్లె **జూలై 29 జనం రిపోర్టర్ :** దైవదర్శనానికి వెళుతూ ఆదివారంఅనంత లోకాలకు వెళ్లిన ముగ్గురు కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు సోమవారం నగరం మండలం గట్టువారిపాలెం గ్రామానికి వెళ్లి మృతులకు సానుభూతిని తెలియజేశారు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం నగరం మండలం కొలగాని వారి పాలెంలో ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కొలగాని రమణ తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం పట్టణంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ చిక్కాల అన్నమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మోపిదేవి పరామర్శించారు మీరు వెంట వైఎస్ఆర్ సీపీ నాయకులు మోపిదేవి వెంకట హరినాథ్ బాబు పెద్దపల్లి జాను హానొక్ షేక్ సుభాని ప్రసాదం వాసుదేవ తదితరులు పాల్గొన్నారు

ఆర్డిఓ గ్రీవెన్స్‌కు ఐదు ఫిర్యాదులు

రేపల్లె **జూలై 29 జనం రిపోర్టర్ :** ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీవెన్స్ ఏర్పాటు చేసిందని స్థానిక ఆర్డీవో హేలా షారోన్ తెలియజేశారు ప్రతి సోమవారం 10 గంటల నుండి ఒంటిగంట వరకు గ్రీవెన్స్ సెల్ ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . నగరం మండలం సజ్జవారిపాలెం చెక్ పోస్ట్ దగ్గర పంట కాలవ ఆక్రమణకు గురికాబడింది అని సదరు ఆక్రమణలు తొలగించి పంట పొలాలకు సాగునీరు అందించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ రేపల్లె మండలం అరవ పల్లి గ్రామం నుండి బోగాతి బసవరాజు అన్నవారు తన పొలమును సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ రేపల్లె మండలం నల్లూరు గ్రామం నందు మోటూరు రంగనాయకమ్మ అనువారు తన మనమళ్లకు పొలం ఆన్లైన్ చేయవలసిందిగా కోతూ ఒక అర్జీ రేపల్లె మున్సిపాలిటీ నందు దామెర్ల శ్రీనివాసరావు అను వారు తన ఇంటి స్థలం నందు జరుగుతున్న అక్రమ నిర్మాణాల ను నిలిపివేసిన కోరుతూ ఒక అర్జీ నిజాంపట్నం మండలం పల్లపట్ట గ్రామం నందు పాముల సతీష్ కుమార్ అనువారు తనకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఇచ్చిన స్థలం నందు కొబ్బరి మొక్కలు మామిడి మొక్కలు పెట్టుకొని సాగు చేసు కొనుచున్నానని వాటిని ప్రక్క రైతులు తీసి వేయడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దాఖలు చేశారు

తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై, పదవీ బాధ్యతలు స్వీకరించిన అయిత ప్రకాష్ రెడ్డి....

కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు....

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై, పదవీ బాధ్యతలు స్వీకరించిన అయిత ప్రకాష్ రెడ్డి మొదటిసారిగా రామగుండం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక బి పవర్ హౌస్ గడ్డ వద్ద ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.అనంతరం స్థానిక ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన, అనంతరం స్థానిక గోదావరిఖని బస్టాండ్ వద్ద గల దివంగత నేత మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడడం జరిగింది.ఈ మీడియా సమావేశంలో కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులవడం చాలా సంతోషకరమని ,చాలా సంవత్సరాల క్రితం నుండి కాంగ్రెస్ పార్టీకీ విధేయుడుగా పని చేయడమే కాక, దుద్దిల్ల కుటుంబానికి అతి సన్నిహితుడుగా ఉన్నారు. కష్ట సమయంలో పార్టీకి వెన్నంటూ ఉంటే ఖచ్చితంగా అధిష్టానం గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తారనడానికి నిదర్శనమే ఈరోజు అయిత ప్రకాష్ రెడ్డి కి చైర్మన్ పదవి లభించడం,రానున్న రోజుల్లో అయిత ప్రకాష్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్యం, వాణిజ్య లాజిస్టిక్స్ సృష్టి, వాణిజ్య ప్రమోషన్ల మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంలో సమర్థవంతంగా పనిచేస్తారని ఆశిస్తూ, వారిని ఘనంగా స్వాగతం పలికేందుకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, వార్తను కవర్ చేసేందుకు విచ్చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు నమస్సులు తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం అయిత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు ల సహకారంతో రాష్ట్రంలోని వివిధ వ్యాపారాల వాణిజ్య అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, రామగుండం, ఎన్టిపిసి, గోదావరిఖని పట్టణ అధ్యక్షులతో పాటు, ఎస్సీ, బీసీ, మహిళా, మైనార్టీ, ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రేపల్లె **జూలై 29 జనం రిపోర్టర్ :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ చేయమని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు సోమవారం నియోజకవర్గంలోని ప్రజ్ఞం పంచాయతీ శివారు చెక్కవారి పాలెంలో ఉన్న ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులందరికీ సమయానికి సాగునీరు అందాల ఎత్తిపోతల పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తంతాను మురళీధర్ రావు బొమ్మిడి రామకృష్ణ ఓ గిపోయిన వెంకట యాదవ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల, చట్టబద్ధ హక్కులు అమలు గూర్చి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలి.....

-ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న....

రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ : సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల గూర్చి చట్టబద్ధ హక్కులు అమలు గూర్చి, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న ఎమ్మెల్యేలను కోరడం జరుగింది. సింగరేణి సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనులు చేస్తున్నారు వీరికి కోల్ ఇండియా వేతనాలు కానీ ,చట్టబద్ధ హక్కులు కానీ వీరికి నేటికీ అమలు కావటం లేదు ఇట్టి అంశాలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కార్మికులను మోసం చేయడమే కాక, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని నిండు శాసనసభలో బాధ్యతగల ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడినప్పుడు నోరు విప్పని కోల్బెల్టు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, దాని ఫలితంగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడ్డాక, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రత్యేకంగా కాంట్రాక్టు కార్మికులకు కలిసినప్పుడు హామీలు ఇచ్చారు. ఇట్టి విషయాలపై నేటికీ రెండు దపాల సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ కోల్బెల్ట్ ఎమ్మెల్యేలకు మంత్రులకు ఈ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వినతిపత్రంగా ఇచ్చి మాట్లాడడం జరిగింది. అయినా నేటికీ వీరి సమస్యను పరిష్కారానికి మార్గం చేయలేదు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో నాలుగు తపాలా సమీక్ష సమావేశం చేసినప్పటికీ ,ఈ కార్మికుల యొక్క వేతనాల చట్టబద్ధ హక్కుల అమలుకై చర్చించిన పాపాన పోలేదు, కాబట్టి ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికైనా ఈ శాసనసభ వేదికగా ఈ కార్మికుల సమస్యలను మాట్లాడి పరిష్కరించి, కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను, మంత్రులను కోరడం జరుగుతున్నది అలా జరగకపోతే భవిష్యత్తులో సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులను ఐక్యం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబెట్టవాల్సి ఉంటుందని మరో మారు పత్రిక ముఖంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం అని అన్నారు.

ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి పత్రం అందజేసిన చల్లవారిగూడెం నిర్వాసితులు

వేలేరుపాడుజూలై 29 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలంలోని నిర్వాసిత గ్రామాలను 2022 సంవత్సరంలో గత ప్రభుత్వం చల్లవారిగూడెం దగ్గర నిర్వాసిత కాలనీకి మమ్మల్ని మోసం చేసి కాలనీలకు తరలించారు 2022 వచ్చినటువంటి గోదావరి వరదలకు విలేరుపాడు మండలం నుండి వచ్చిన గ్రామాలు, శ్రీరాంపురం,జగన్నాధపురం, చిగురు మామిడి, నార్లవరం, ఠాట్కూరు గుమ్ము , రేపాకు గుమ్ము, కట్కూరు, గత ప్రభుత్వం మమ్మల్ని దగా చేసి నిర్వాసితుల కాలనీలకు మమ్మల్ని తరలించారు, మా గ్రామాలకు అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు కానీ మేము ఇక్కడికి వచ్చిన దగ్గర నుండి కనీస సౌకర్యాలు లేక పిల్లలకు స్కూలు లేక మౌలిక వసతులు లేక రోడ్లు లేక నానా ఉపాధి లేక అవస్థలు పడుతున్నాము, కొంతమంది నాన్ లోకల్ గా పరిగణించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాకుండా చేశారు, తక్షణమే మా గ్రామాలకు మీరు సందర్శించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు ప్రభుత్వం ప్రకటించిన 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మా ఏడు గ్రామాలకు కూడా ఇవ్వాలని వేడుకుంటున్నాము, సానుకూలంగా స్పందించి త్వరలో నిర్వాసితుల కాలనీలను సందర్శిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ,మిరియాల పుల్లారావు జిల్లా బత్తుల వెంకటేశ్వరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏడు గ్రామాల గ్రామ మహిళలు పెద్దలు పాల్గొన్నారు

కెవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం.

పొన్నూరు జూలై 29 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని విద్యానగర్ లో అమ్మ వృద్ధాశ్రమం లో సోమవారం కె.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఉప్పల రాజ్యలక్ష్మి వర్ధంతి సందర్భంగా అన్నదానం జరిగింది ఈ కార్యక్రమానికి సహాయం చేసిన దాతలు ఉప్పల శ్రీధర్ , పద్మ సహాయంతో ఆశ్రమం లో ఉన్నవారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ ట్రస్ట్ ఫౌండర్ విజయకుమార్ మాట్లాడుతూ అన్నదానం చేయటానికి సహకరించిన దాతలకి ట్రస్టు తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలా ఎందరికో అన్నదానం చేయడానికి పుట్టినరోజుల,జ్ఞాపకార్థాల కార్యక్రమాలు మిగిలిపోయిన ఆహారాన్ని పంపిస్తే ట్రస్టు తరుపున పేదలకు అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాస్టర్ తిమోతి, మంద్రు కిరణ్ , ఉదయ్ కుమార్, ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అన్నదానం చేయవలసిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ట్రస్ట్ ఫౌండర్ కాట్రగడ్డ విజయ్ కుమార్ తెలిపారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల, చట్టబద్ధ హక్కులు పై అమలు కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలి...

-తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్...



రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ : సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెరుగుదల గూర్చి, చట్టబద్ధ హక్కులు అమలు గూర్చి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు శాసనసభలో చర్చించాలని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఎమ్మెల్యేలను కోరడం జరిగింది. సింగరేణి సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనులు చేస్తున్నారు, వీరికి కోల్ ఇండియా వేతనాలు కానీ చట్టబద్ధ హక్కులు కానీ వీరికి నేటికీ అమలు కావటం లేదు, ఇట్టి అంశాలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కార్మికులను మోసం చేయడమే కాక ,సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని నిండు శాసనసభలో బాధ్యతగల ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడినప్పుడు నోరు విప్పని కోల్బెల్టు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాని ఫలితంగా ,నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని ,కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రత్యేకంగా కాంట్రాక్టు కార్మికులకు కలిసినప్పుడు హామీలు ఇచ్చారు. ఇట్టి విషయాలపై నేటికీ రెండు దపాల తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం కోల్బెల్ట్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఈ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వినతిపత్రంగా ఇచ్చి మాట్లాడడం జరిగింది. అయినా నేటికీ వీరి సమస్యను పరిష్కారానికి మార్గం చేయలేదు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో నాలుగు తపాలా సమీక్ష సమావేశం చేసినప్పటికీ, ఈ కార్మికుల యొక్క వేతనాలు, చట్టబద్ధ హక్కులపై ఎమ్మెల్యేలు మంత్రులు ఇప్పటికైనా ఈ శాసనసభ వేదికగా ఈ కార్మికుల సమస్యలను మాట్లాడి, పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను మంత్రులను కోరడం జరుగుతుంది. సింగరేణి సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనులు చేస్తున్నారు, ఇట్టి విషయాలపై కోల్బెల్ట్ ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వినతిపత్రంగా ఇచ్చి మాట్లాడడం జరిగింది అయినా నేటికీ వీరి సమస్యను పరిష్కారానికి మార్గం చేయలేదు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో నాలుగు తపాలా సమీక్ష సమావేశం చేసినప్పటికీ ఈ కార్మికుల యొక్క వేతనాల చట్టబద్ధ హక్కుల అమలుకై చర్చించిన పాపాన పోలేదు కాబట్టి ఎమ్మెల్యేలు మంత్రులు ఇప్పటికైనా ఈ శాసనసభ వేదికగా ఈ కార్మికుల సమస్యలను మాట్లాడి పరిష్కరించి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను, మంత్రులకు తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కమటం సందీప్, మహేందర్ , ఓసిపిత్రి బెల్ట్ సెక్షన్ కార్మికులు పాల్గొన్నారు.

పదేళ్ల ప్రభుత్వ పాలనలో రామగుండం నియోజకవర్గం లో తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు తప్ప ఈ ప్రభుత్వం చేసింది శూన్యం...

-ఎమ్మెల్యేగా నా పాలనలో మూడేళ్లు ఎలక్షన్ కోడ్, కరోనా తోనే గడిచిపోయింది.

-నిలిచిపోయిన పనులను వెంటనే చేపించకుంటే రామగుండం కార్పొరేషన్ ముట్టడిస్తాం...

-పెద్దపెల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కోరుకంటి.చందర్...

రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ : గోదావరిఖని పట్టణం గ్రామపంచాయతీ స్థాయి నుండి నోటిఫికేషన్ గా ఎదిగి మున్సిపాలిటీ క్యాడర్లో అడిగిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఈ ప్రాంతాన్ని కార్పొరేషన్ గా ఏర్పాటు చేసి ,సీఎం ప్లాన్ కింద 200 కోట్ల రూపాయలతో రోడ్లు మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి పట్టణ ప్రగతి నిధుల ద్వార చేసిన విషయం ఈ ప్రాంత ప్రజలకు విధితమే,సీఎం కేసీఆర్ చొరవతో ఈ ప్రాంత ప్రజలకి సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకి వైద్య సదుపాయం అందించడం కోసం జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని, గని కార్మికులు గనిలో ప్రమాదాలు జరుగుతున్నప్పుడు హైదరాబాద్ కు తక్షణమే తీసుకెళ్తా ఉంటే ఎంతోమంది చనిపోయారని, మెడికల్ కళాశాల ఇక్కడ ఉంటే మెరుగైన వైద్యం అందించి ఈ ప్రమాదాలను అరికట్టవచ్చని సామాన్య మానవుడికి ఉచిత వైద్యం అందించడం కోసం ఇక్కడ కళాశాలను ఏర్పాటు చేయాలని మా సీఎంను కోరగా, మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లకి ప్రత్యేకంగా కొంత కోట కేటాయించాలని కోరితే కేటాయించారు, అలాగే సింగరేణి కార్మికుల కోసం ప్రత్యేకంగా హాస్పిటల్ లో ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని ,ఇది పూర్తి కాలేదని దీనిని ప్రస్తుత శాసనసభ్యులు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున అసెంబ్లీలో చర్చకు తెచ్చి సీఎంతో సంబంధిత మంత్రులతో మాట్లాడి పూర్తి చేయాలని కోరారు. పది సంవత్సరాల క్రితం రామగుండం బసంత్ నగర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం కు రైల్వే, ఫారెస్ట్ అనుమతులు జాప్యం తో 2014- నుండి 2018 వరకు బ్రిడ్జి నిర్మాణం జరుగక పోవడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి అనేక మంది ప్రాణాలను కోల్పోయారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కి వివరించి యుద్ధ ప్రాతిపదిక రైల్వే, ఫారెస్ట్ అనుమతులు ఇవ్వాలని కేసీఆర్ ఆదేశాలతో బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేపించడం జరిగింది. ఇప్పటివరకు దాన్ని ప్రారంభించకపోవడం పట్ల అనేక ఇబ్బందులు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రారంభోత్సవానికి ఆలస్యం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని వెంటనే దీనిపైన చొరవ తీసుకొని ప్రారంభించేలా ప్రస్తుత ఎమ్మెల్యే చూడాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కోసం పెద్దపల్లి కి వెళ్లే ప్రజల ఇబ్బందులను తొలగించడం కోసం అందుబాటులో గోదావరిఖనిలో సబ్ రిజిస్టార్ ఆఫీసును ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గోదావరిఖని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి మంజూరు చేపించాము అని అన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో అప్పుడు ప్రారంభం చేయలేక పోయాము సబ్ రిజిస్టర్ కార్యాలయం పెద్దపల్లి నుండి వెంటనే కార్యాలయాన్ని గోదావరిఖని మార్పించి, ఈ ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశాము అని అన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించాలని ఉద్దేశంతో చదువుకున్న విద్యార్థులకు, దూరప్రాంతాలకు వెళ్లి తల్లిదండ్రులకు దూరంగా వెళ్లి ఉద్యోగాలు చేయకుండా ఇక్కడే ఐటీ పార్కును ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరగా, అందుకు స్పందించిన కేటీఆర్ 30 కోట్ల రూపాయలతో పార్కును ఏర్పాటు చేయడం కొరకు ప్రారంభోత్సవం చేసినప్పటికీ ఇప్పటివరకు అక్కడ ఎలాంటి కార్యాచరణ చేపట్టాక పోవడం బాధకరం. వెంటనే ఐటీ పార్క్ పనులు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు. 7 కోట్ల రూపాయలతో లక్ష్మీ నగర్ లో పార్కింగ్ కాంప్లెక్స్ కు కేటాయించినప్పటికీ కరోనా వలనో, కాంట్రాక్టర్ లోపం వలనో, నిధులతో లేమిటి వల్లనో ఇబ్బందు ఎదురైపనులు ఆగిపోవడం జరిగింది. అలాగే 35వ డివిజన్ శాఖాహార మాంసాహార మార్కెట్ పనులు,26వ. డివిజన్ లో కూరగాయల మార్కెట్ 5వ డివిజన్ లో అంబేద్కర్ భవన్ లో 200 కోట్లల్లో సీఎం ప్లాన్ గ్రాంట్ నిధులు కేటాయించారు. నిధుల కొరత మూలనా పనులు అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయి శాసనసభ్యులు అసెంబ్లీ లో ముఖ్యమంత్రినీ ఒప్పించి నిధులు తెప్పించి పనుకు ప్రారంభించాలని డిమాండ్ చేశాను అని అన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఫైంకలైన చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణం పనుల కొరకు కేటాయించడం జరిగిందని, ఇందులో మున్సిపల్ కార్యాలయం నుండి 1 టౌన్ పోలీస్ స్టేషన్ వరకు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 1 టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఫైంకల్ చౌరస్తా వరకు పూర్తి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (100) కోట్ల నిధులను రామాగుండం నవనిర్మాణసభ స్టేడియం లో ఏర్పాటు చేసి కేటిఆర్ ని ఒప్పించి (100) కోట్లు మంజూరు చేపించడం జరిగింది. ఈ నిధులతో (50) డివిజన్లలో అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రణాళికలు రూపొందించామని,అలాగే ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు ఇవ్వాలని 2023లో నిర్ణయించడం జరిగిందని, అందుకు సరైన సమయం లేకపోవడం మళ్లీ ఎన్నికల కోడ్ రావడంతో ఆ పనులు నిలిచిపోయావని, వీటిని కూడా వెంటనే స్థానిక శాసనసభ్యులు స్పందించి పూర్తి చేపించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం సమస్యలను అసెంబ్లీ వేదికగా మాట్లాడి అభివృద్ధి కార్యాచరణ మొదలు పెట్టాలని ప్రస్తుతం గోదావరిఖని పట్టణంలో ఇప్పటివరకు నిలిచిపోయిన పనులన్నీ వెంటనే పూర్తి చేయించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ముందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేస్తామని మాజీ శాసన సభ్యులు. "కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో.పట్టణఅధ్యక్షులు చల్లా గురుగుల మొగిలి ,బొడ్డు రవీందర్ ,మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బొడ్డుపెల్లి శ్రీనివాస్, చెల్కలపెల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, నారాయణదాసు మారుతి, కౌటం బాబు, బాదే రాజు.లు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు లేక నిత్యం ప్రమాదాలు

కర్లపాలెం జూలై 29 జనం రిపోర్టర్ :యాజలి హై స్కూల్ సమీపం నుండి ఖజిపాలెం వరకు రోడ్డు మార్జిన్ లేక వాహన చోదకులు, పాదచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు నిన్న జరిగిన ప్రమాదంలో పాటు గతం లో జరిగిన ప్రమాదాల్లో సుమారుగా ఏడుగురు మృత్యువాతపడ్డారు. దీనికి ప్రధాన కారణం రోడ్డు కు ఇరువైపులా దట్టమైన చెట్లు పెరగటం, రోడ్ మార్జిన్ లేకపోవటం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది వీటిని తొలగించి రోడ్డు విస్తరణ చేయాలి అని దమన్నవారి పాలెం సర్పంచ్ గుర్రపు శాల వెంకటేశ్వరమ్మ ఈ రోజు కలెక్టర్ కు గ్రీవిన్స్ లో ఆర్జి ఇచ్చారు. సానుకూలంగా స్పందించి న కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల - రాజానగరం, బుట్టాయిగూడెం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రిబాలరాజు

బుట్టాయిగూడెంజూలై 29 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం గిరిజన ఆశ్రమ స్కూల్ను ఆకస్మిత తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే చిరు బాలరాజు అక్కడ స్కూల్ వివరాల అడిగి పలు రికార్డులను పరిశీలించారు అంట తనిఖీ లో భాగంగా పదవ తరగతి క్లాస్ విద్యార్థుల తో పాటు క్లాస్ విన్నారు..ఇంగ్లీష్ లో కొంత వెనుకబాటును గుర్తించి.. విద్యార్థులకు ఇంకా సులభతరంగా బోధన చెయ్యాలని టీచర్స్ కి సూచించారు, అలాగే విద్యార్థుల హాస్టల్ వసతి, సదుపాయాలు, భోజనాలు, టాయిలెట్స్ గురించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.. ఇంకా ఏవైనా సదుపాయాలు కావాలంటే చెప్పాలని ప్రిన్సిపాల్ కి చెప్పారు.తదానంతరం విద్యార్థుల వసతి భవనాని, మెస్ ను తనిఖీ చేసి.. భోజనం చేశారు...డైనింగ్ మెస్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించాలి.. జేసీబీ ని పంపిస్తాను శుభ్రం చేయించండి అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రిన్సిపాల్ కి చెప్పారు.. విద్యార్థుల భవిష్యత్ ముఖ్యం. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

సిపిఎం పార్టీ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో..

సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ....

రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ : సింగరేణి బొగ్గు గమల వేలంపాట నిలిపివేయాలని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, డిమాండ్ చేస్తే సిపిఎం రాష్ట్ర కమిటీ సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర చేపట్టింది. బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ, సోమవారం మేడిపల్లి సెంటర్లో సిపిఎం పార్టీ ఎన్టీపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి ఎం రామాచారి మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను వేలానికి పెట్టి కార్పొరేట్ సంస్థలకు అప్పగించుతున్నది. సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు గనులను కూడా వేలానికి పెట్టింది.బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేయాలని, సింగరేణికే కేటాయించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ చేపట్టిన సింగరేణి పరిరక్షణ యాత్ర జూలై 30న. గోదావరిఖనికి చేరుకుంటుందని,31న.సాయంత్రం ఐదు గంటలకు గోదావరిఖని మేన్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిటీ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బీవీ రాఘవులు హాజరవుతున్నారని, బస్సు యాత్ర బృందంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పైళ్ల ఆశయ్య రానున్నారని అన్నారు. బహిరంగ సభకు కార్మికులు ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, నాంసాంని శంకర్, తుంగ పిండి మల్లేష్, ఏం సాంబయ్య, అక్కపాక శంకర్, జి సతీష్, తిరుపతి, దర్ని రాజయ్య పాల్గొన్నారు.

చిరు పవన్ అభిమాన సంఘాల నియోజవర్గ నూతన కమిటీ ఎన్నిక

నరసాపురంజూలై 29 జనం రిపోర్టర్ : నర్సాపురం నియోజకవర్గ చిరు పవన్ అభిమాన సంఘాల నూతన కమిటి సోమవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యింది.జిల్లా అద్యక్షులు కోపల్లె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా నియోజవర్గ అధ్యక్షులుగా అంజనా సత్తిబాబు, ఉపాధ్యక్షులుగా మొగల్తూరు మండలం శేరేపాలెంకు చెందిన దుసనపూడి కోటేశ్వరరావు ను ఎన్నికున్నారు.నూతన కమిటీ సభ్యులందరి ను పలువురు పలువురు అభినందించారు.

ముంపుప్రాంతాల సమస్యలు పరిష్కారము పై కృషి

- కలెక్టర్ దృష్టికి కూటమి నాయకులు ములకాల సాయి కృష్ణ విజ్ఞప్తి

.ఆర్.పురం, జూలై 29 జనం రిపోర్టర్ : వరద విపత్తులతో నానా అవస్థలు పడుతున్న ముంపు ప్రజలకు నిర్వాసితులకు న్యాయం చేసే విదంగా సమస్యల పట్ల ప్రభుత్వానికి తెలియ జేయడం జరుగుతుందని ఆదిశగా సోమవారం మండల పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు విన్నవించినట్లు జన సేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తెలిపారు. మండలంలోని ధర్మ తాళ్ల గూడెంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వరద బాధితులు పడుతున్న ఇబ్బందులు వారి సమస్యలు తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ చింతరేవుపల్లి, శ్రీరామగిరి, సీతంపేట ఇతర కొండలపై ఉంటున్న ప్రజలు మరియు వారం రోజుల పైగా ముంపు లోనే ఉన్న గ్రామాల ప్రజలు నరకయాదన అనుభవిస్తున్నారనీ వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించి మౌలిక సదుపాయాలతో కూడిన పునరావాస కాలనీలు ఏర్పాటుచేసి త్వరితగతిన పంపించడానికి మీరు కృషి చేయాలనీ కోరారు ప్రస్తుతం ముంపుకు గురి అయిన కొత్తగా పెళ్లయి రేషన్ కార్డు లేని వారికి కూడా అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో వాళ్ళని ఆదుకోవడం ప్రభుత్వ కర్తవ్యం ఈ విషయాన్ని పరిగణ లోకి తీసుకోవాలని ఆయనను కోరడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాస కాలనీల విషయంలో త్వరలోనే చర్యలు తీసుకుంటామని, నిత్యవసరాలు ఇతర సదుపాయాలు అందరికీ అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కార్యదర్శి బాగుల అంజనరావు, ఉన్నత అధికారులు,అధికారులు, పోలీసు సిబ్బంది నాయకులు పాల్గొన్నారు

బొర్రంపాలెం పిహెచ్సిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

టి .నరసాపురం జూలై 29 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం, బొర్రంపాలెం పంచాయతీ లో ఉన్నటువంటి ప్రాథమిక హెల్త్ కేర్ సెంటర్ ని పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారు సందర్శించారు.గత ప్రభుత్వం లో నూతన భవనం కొరకు కొంత నిధులు కేటాయించి కనీసం బేస్మెంట్ కూడా నోచుకోలేదు..దోపిడీ ఎక్కువైంది సుమారుగా 2.5 కోట్లు తినేసిన వైనం .. చిప్స్ రాళ్లు వదలలేదు, ఇసుక వదలలేదు.. అంతా మాయం...కాంట్రాక్టు కూడా విరామించుకున్న స్థాయి తెచ్చారు వైస్సార్సీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే మండి పడ్డారు నూతన కి కేటాయించి సైట్ ని సందర్శించి... దీని పై పూర్తి వివరాలు ఇవ్వండి, దాని పై తగిన చర్యలు తీసుకుంటాం... అలాగే పునః ప్రారంభం కు ఏ విధంగా వెళ్ళాలి అనే అంశం ఉన్నత అధికారుల తో చర్చించి, పనులు ప్రారంభం అయ్యేలా చేస్తాము అని స్థానిక డాక్టర్స్ కి, బొర్రంపాలెం ప్రజలకూ మాట ఇచ్చినా పోలవరం

నిండు గోదావరిలో విద్యుత్ ఉద్యోగుల నిరంతర సేవలు

– నిరంతరం విద్యుత్ అందించి ప్రతీ ఒక్క ఉద్యోగికి సర్వదా కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

– పడవల పై వెళ్లి విద్యుత్ సేవలు

వి.ఆర్.పురం,జూలై 29 జనం రిపోర్టర్ : విధినిర్వాహణలో విద్యుత్ ఉద్యోగుల ప్రతిభకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు, అసలే వరదలు ఆపై భారీ వర్షాలు, ఐనాఎక్కడా తగ్గలేదు విలీనమండలాల ప్రజలకు వరదల్లో నిరంతరం విద్యుత్ సౌకర్యాలు కల్పించి శభాష్ అనిపించారు. సోమవారం కూనవరం పోలీస్ స్టేషన్ వెనుక సైడ్ ఉన్న నీటిలో మునిగి ఉన్న వైర్లను సరిచేసి, వి.ఆర్.పురం మండలానికి 11 కె.వి.పీడర్ లోకి మార్చడం జరిగిందని, విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఏది ఏమైనా ఇంత ఇబ్బందుల్లో కూడా నిరంతరం విద్యుత్ అందించి ప్రతీ ఒక్క ఉద్యోగికి సర్వదా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. వర్షాలు ఐనా రాత్రనక పగలనక ఎక్కడా తెగ్గేదే లేదు అంటూ విద్యుత్ సిబ్బంది, నిండు గోదావరిలో నాటు పడవలపై వెళ్లి, ఎక్కడ సమస్య ఉన్నదో గుర్తించి, సమస్యను త్వరిత గతిన సరిచేసి వరద ప్రభావిత ప్రజలకు నిరంతరం విద్యుత్ సౌకర్యాలు కల్పించి శభాష్ అనిపించారు. వరద ఉధృతి వల్ల విఆర్ పురం మండలం మొత్తం జల దిగ్బంధమయింది, ఈ నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది వరద మూడో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహించినా సరే నిరంతరంగా విద్యుత్ను మండల హెడ్ కోటర్కు అందించారు. విద్యుత్ సిబ్బంది పనితీరును చూసి మండల ప్రజలు విద్యుత్ సిబ్బంది కి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ కే బాపూజీ, ఎల్ఎం లచ్చి రెడ్డి, జేఎల్ఎం పి రామిరెడ్డి, జే అశోక్ ఏఎల్ఎం, కే రమేష్ చంద్ర జేఎల్ఎం ఎం వెంకటేశ్వర్లు, జేఎల్ఎం పి భీమయ్య, జేఎల్ఎం ఎస్ సుధాకర్, ఎఫ్ డబ్ల్యు డి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శుభదిన్ భోజనం కార్యక్రమం వరుపులు సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు

ఏలేశ్వరం, జూలై 29 జనం రిపోర్టర్ : ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరుపుల సత్యప్రభ ఆదేశాల ప్రకారం మండలంలోని తిరుమాలి గ్రామంలో శుభదిన్ భోజనం కార్యక్రమాన్ని ఎంపీటీసీ పసలసూరిబాబు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు

కోరుకొండ నూకరాజు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యుత్ తో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యకమిటి చైర్మన్ నూకలబంతి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ తోట శివ,కోరుకొండ నూకరాజు యూత్,తిరుమాలి టీడీపి నాయకులు కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం రజనీ కుమారి, ఉపాధ్యాయులు యు మల్లేశ్వరరావు, జి చంద్రశేఖర్, వాగు విశ్వనాథ్, కె హరిచంద్ర శేఖర్, సిహెచ్ వివి రమణ, టి హెచ్ ప్రసాద్, పి వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

పశువుల దాణా సరఫరా చేయాలి

– తేదేపా సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు

– మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్

– స్పందించిన జిల్లా కలెక్టర్

విఆర్ పురం,జూలై 29 జనం రిపోర్టర్ : వరద ప్రాంతాల్లో ఈమూడు నెలలు పశువులకు మేత దొరకక మూగజీవాలు మృత్యువాత పడతాయని ఏటువంటి మేత వాటికి దొరకదని ఈనేపథ్యంలో వాటికి దాణా సరఫరా అత్యవసరం అనితెదేపా సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు మాజీ సొసైటి చైర్మెన్ ముత్యాల చంద్ర శేఖర్ సోమవారం మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టరు దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో మైలవరం ఏమ్ ఎల్ ఎ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కువిన్నవించడంజరిగిందని అప్పుడు తక్షణం దాణా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారని,ఇక్కడి పశులకు దాణా సరఫరా చేశారని అలాగే ఇప్పుడుకూడ రెండు నెలలు వరకు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల పశురైతులకు ప్రత్యేకంగా బపర్ స్టాక్ పెట్టినట్లు దాణా సరఫరా చేయాలని వారు కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ దినేష్ కుమార్ సానుకూలంగా స్పందించి సరఫరా చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బొర్రా నరసింహారావు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల వారు వరద బాధితులను ఆదుకోండి.

ఎటపాక జూలై 29 జనం రిపోర్టర్ : ఎటపాక: స్వచ్ఛంద సంస్థల వారు వరద బాధితులను ఆదుకోవాలని గన్నవరం సర్పంచ్ భద్రమ్మ , ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ (శైలజ)ఎంపీటీసీ కంటే రాజులు పిలుపునిచ్చారు. ఏటపాక మండలం గన్నవరం లో వరద బాత కుటుంబాలని సందర్శించి మాట్లాడారు. వరదలు వచ్చి ఇండ్లు మునిగి పోయి ఉన్నామని స్వచ్ఛంద సంస్థలు అయిన జమాల్ ఖాన్ ట్రస్ట్, గూంజ్, లయన్స్, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలన్నారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రం లో భద్రాచలం మా మండలంగా ఉన్నప్పుడు వరదలు వరదలొచ్చినప్పుడల్లా రాష్ట్ర, కేంద్ర మంత్రులు, పర్యటించిన సందర్భాలు ఉన్నాయని, నేడు ఏపి రాష్ట్రం లో ఎటపాక మండలంగా ఏర్పడి ఏపికి కడచివర ఉన్నందున ఎవరికి అక్కర లేని పరిస్థితి దయనీయంగా ఏర్పడిందన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంతో తరచూ గోదావరి వరదలు వచ్చి తగ్గకుండా నెలలు తరబడి తిష్ట వేయడంతో రైతులు పంటలు వేయడానికి ముందుకు రావడం లేదు. ఏటా వరద నష్టంతో పంటలు వేయడమే తగ్గించారు. వ్యవసాయం మీద ఆధార పడే వారికి పనీ దొరక్క నాలుగు నెలలు కాలంలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. రైతాంగం కూడా అప్పులు పాలై దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. పోలవరం ముంపు లో ఉన్న ఎనిమిది మండలాలలో పోలవరం, కుక్కునూరు, వేలేర పాడు, దేవిపట్నం, కూనవరం, చింతూరు , వి ఆర్, పురం, మండలాలలో ఎన్నో కొన్ని గ్రామాలను ముంపులో చేర్చారని.ఒక్క ఎటపాక మండలం లో ఒక్క గ్రామాన్ని ముంపులో చేర్చలేదని ఈ మండలాలలోని 90శాతం భూములకు పరిహారం కోసం ఒక నోటిఫికేషన్ ఇచ్చారు కానీ ఒక్క ఎకరానికి గానీ, ఒక్క గ్రామానికీ కూడా పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2022లో గోదావరి వరదలకు ముంపు గురైన మా గ్రామాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యటించారు.ముఖ్యమంత్రి గారు ఇప్పుడైనా మాకు పరిహారం ఇచ్చి మాకు న్యాయం చేస్తే మేము సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోతాము. అప్పటి వరకు భద్రాచలం స్వచ్ఛంద సంస్థలు , ప్రముఖులు,ఇతర తెలంగాణ సంస్థల వారు వరద బాధితులను మరియు పనులు లేక పస్తులుంటున్న గ్రామస్తులందరినీ ఆదుకోవాలని కోరారు. జమాల్ ఖాన్ గారు వరదల్లో ఇల్లు మునిగి పూరి గుడిసెలలో వున్న వారికి రేకులు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నాడు-నేడు లో గురైన పాఠశాల అభివృద్ధి

–గడ్డ కట్టిన సిమెంట్ బస్తాలు.తుప్పుపడుతున్న ఇనుప ఊసలు

–దిబ్బలపల్లవపాలెం స్కూల్లో వృదాగా పోతున్న మెటీరియల్.

మొగల్తూరు, జూలై 29 జనం రిపోర్టర్ : గత ప్రభుత్వ హయాంలో పాఠశాల అభివృద్ధికి చేపట్టిన నాడు-నేడు పథకంలో అభివృద్ధి శూన్యం గా కనిపిస్తుంది. మండలంలో పేరుపాలెం సౌత్ పంచాయతీ పరిధి దిబ్బల పల్లవపాలెం మండల పరి షత్ పాఠశాలలో రెండవ విడతలో ఎంపిక అయ్యింది. ఈ పథకంలో బాలికల టాయ్ లెట్ స్కూల్ ప్రహరీ గోడ, మంచినీటి సదుపాయల కల్పనకు రూ.25 లక్షలు మంజూరుకు నాటి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈనిధుల్లో సుమారు రెండున్నర సంవత్సరాల క్రితమే తొలివిడతగా రూ.12లక్షలు వరకూ నిధులు మం జూరయ్యాయి. ఆసమయంలో బాలికల టాయ్లెట్, కొంత మేర స్కూల్ ప్రహరీ నిర్మించి మిగిలిన పనలు నిలిపివేశారు. ఈ నిర్మాణాలకు కొనుగోలు చేసిన సుమారు 60 బస్తాలు సిమెంట్ పాఠశాల వంట గదిలో నిల్వ ఉంచారు. ఆసిమెంట్ నిల్వ ఉంచి రెండు సంవత్సరాలు కావస్తుండటంతో ప్రస్తుతం ఆబస్తాలు గడ్డ కట్టి నిరుపయోగంగా మారాయి. స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం మధ్యలో వదిలివేయడంతో నిర్మాణానికి కొనుగోలు చేసిన ఇనుప ఊసలు స్కూల్ ప్రాంగణంలో ఆరుబయట ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉండటంతో ప్రస్తుతం ఉన్న ఊసలు తుప్పుపట్టాయి. ఇక నిర్మాణానికి కొనుగోలు చేసిన కంకరు, గోదావరి ఇసుక, ఇటుకలు చిందరబందరగా ఉండి పోయాయి. విద్యార్థుల తాగునీటి అవసరాలకు చేపట్టాల్సిన మం చినీటి ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. అభివృద్ధి పనులు పూర్తి చేయకపోవడంతో నిర్మాణ సామాగ్రి నిరుపయోగంగా మారింది. వంట గదిలో సిమెంట్ బస్తాలు ఉండటంతో విద్యార్థులకు ఆహారం తయారీకి వంట ఏజేన్సీ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు పాఠ శాల అభివృద్ధి నిలిచిపోవడం, మెటీరియల్ వృదాగా మారడంతో ఆవేదన చెందుతున్నారు. దీనిపై ఆసమ యంలో ప్రధానోపాధ్యాయుడు ఇంజేటి హర్ష శ్రీకాంత్ ను వివరణ కోరగా తాను డిప్యూటేషన్ పై దిబ్బలపల్ల వపాలెం స్కూల్ ఏడు మాసాలు పని చేశానని ఆసమయంలో బాలకల టాయ్లెట్, కొంత వరకూ స్కూల్ ప్రహరీ గోధ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు. వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టేందుకు పాత ట్యాంకును తొలగించి కొత్త ట్యాంకు నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఈసమయంలో తనకు డి ప్యూటేషన్ కాలం ముగియడంతో తాను పోస్టింగ్ చేసే తెన్నేటి పేట స్కూల్ కు విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధుల్లో ఇంకనూ రూ.70 వేలు నగదు ఎస్ఎంసీ ఖాతాల్లో ఉన్నాయని త్వరలో పనులు పూర్తి చేస్తామన్నారు.

మెటీరియల్ పాడై నిధులు వృదా అవుతున్నాయి.

మాజీ వైస్ ఎంపీపీ ఆంధ్రాజు రామన్న.

దిబ్బలపల్లవపాలెం ప్రాధమిక పాఠశాల అభివృద్ధికి నాడు-నేడు పథకంలో మంజూరైన నిధులకు పనులు చేయకపోవడంతో నిర్మాణం కోసం కొనుగోలు చేసిన సిమెంట్ గడ్డ కట్టడం, ఇనుప ఊసలు తుప్పు పట్టడం, మెటల్ రాళ్ళు చిద్రంగా వృదా అవుతున్నాయి. ఇకనైనా విద్యార్థుల అవసరాలు గుర్తించి పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతున్నాం.

ప్రభుత్వ వైద్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో వైద్య శిబిరాలు.

ఎటపాక జూలై 29 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పంచాయతీ పరిధిలో చంద్రంపాలెం, చిన్నంపేట, బొజ్జిగుప్ప, మేడువాయి, రాజుపేట కాలనీ, గంగారం, ఎటపాక గ్రామాలలో నెల్లిపాక ప్రైమరీ హెల్త్ సెంటర్ వారి సారథ్యంలో ఎటపాక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అధిక వర్షాలు,వరదలు కారణంగా ప్రజలకు డెంగ్యూ మలేరియా ఇతర వ్యాధులు బారిన ప్రజలు పడకుండా ఉండాలంటే సకాలంలో వైద్య పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని అలాగే ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో నీళ్లు ఎక్కడికి అక్కడ ఆగిపోవడం వల్ల దోమలు ఎక్కువైపోయి తద్వారా రోగాలు వస్తాయని వాళ్ళు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ పాల్గొని అన్ని గ్రామాలలో ముఖ్యంగా ముంపు గ్రామాలలో అత్యంత వేగంగా వైద్య ఆరోగ్య శాఖ వాళ్ళు పనిచేయాలని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది, లలిత మహేశ్వరి , గంగరాజు , తుర్రం మాధవి ఆశ వర్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు

కార్యకర్తలు అండగా జనసేన పార్టీ: మార్కండేయ బాబు

పొన్నూరు జూలై 29 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు గత కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పచ్చలతాడిపర్రు గ్రామ క్రియాశీలక కార్యకర్త వేంపాటి లక్ష్మీనారాయణ కి ఆస్పత్రి వైద్య ఖర్చు నిమిత్తం పవన్ కళ్యాణ్ పంపించినటువంటి 32830 రూపాయల క్రియాశీలక భీమ చెక్కును అందజేసిన నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కూడా కుటుంబ సభ్యులతో సభ్యత భీమా నమోదు చేసుకొని పార్టీ అండగా ఉంటూ మీరు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించుకోవాలని సభ్యత్ నమోదు కార్యక్రమం గడు మరొక వారం రోజులు పొడిగించారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజవర్గంలో ఇప్పటివరకు 6000 సభ్యత్వాలు నమోదు అయ్యాయని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కీలకపాత్ర పోషించినటువంటి క్రియా వాలంటీర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సభ్యత్వాలు ఇంకా ఉత్సాహంగా చేసి జిల్లాలో మన నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు,దేశంసెట్టి సూర్య, మండల నాయకులు గరికపాటి చిన్నారి, ఎలవర్తి వెంకటేశ్వరరావు, సుధా వసంత్,వెన్ను రామారావు, సంఘ సత్యనారాయణ, పోకల సుధాకర్, టౌన్ నాయకుడు మళ్ళీ పోయిన గోపి, సింగంశెట్టి శంకర్, ఆకుల గోపి, తెలుగుదేశం గ్రామ అధ్యక్షుడు, ఎలవర్తి శేషు,వెంప్రల గోపి, జనసేన గ్రామ నాయకుడు వేంపాటి గోపి,సుంకర శ్రీను,మువ్వ హరి బాబు మరియు జనసేన, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నీలారాపు రవి

ఆధార్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జెఏసి అత్యవసర సమావేశం....

రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా స్థాయి తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జె ఏ సి అత్యవసర సమావేశం గోదావరిఖనిలో బి ఆర్ యస్ ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నీలారాపు రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ,ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జెఏసి రాష్ట్ర అధికార ప్రతినిధి దార మదు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్ లు మాట్లాడుతూ, ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అత్యవసరంగా ఈ నెల 31 బుదవారం నాడు అసెంబ్లీకి వినతి పత్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆటో డ్రైవర్లకు బడ్జెట్ కేటాయించకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.తక్షణమే ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల బడ్జెట్ ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టిన అనంతరం.ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని,ఆటో డ్రైవర్లకు బీమా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని,తదితర డిమాండ్లతో సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాశీపేట రాజయ్య, కార్పొరేషన్ అధ్యక్షులు అంబాల శంకర్, డ్రైవర్స్ రేణికుంట్ల సురేష్, తుంగపెల్లి నర్సయ్య, చినుముల మహేందర్, వీసాల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

పులుమామిడి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ..!!

–దాన అంజయ్య ఇంటి నుండి బోనమెత్తుకుని ...

–పోచమ్మ గుడిమొక్కు తీర్చిన జోగిని శ్యామల..!!

–భక్తులతో పోచమ్మ,మైసమ్మ, దుర్గమ్మఆలయాలకు ఊరేగింపుగా బయలుదేరిన జోగిని శ్యామల..!!

వికారాబాద్ జిల్లా జూలై 29 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో ఆషాడ మాస ఉత్సవాల బోనాల ఘనంగా ఘనంగానిర్వహించారు. సోమవారం మధ్యాహ్నము దాన అంజయ్య వారిసతీమణి అనసూయ వారి కుమారులు. అనిల్ కుమార్, అరవింద్, సురేష్ సాయి తేజ, సాయి ప్రియాంక,అంజయ్య సోదరుడు నర్సింలు, నాగమణి, బంధువులుమానెమ్మ, అమృత, అరుణ, అర్చన ,పోచమ్మ గుడికి బోనాలను సమర్పించాలని ఉద్దేశంతో గ్రామంలోని భక్తులందరూ జోగినిశ్యామల ఎత్తిన బోనం అంగరంగ వైభవంగా గల్లి గల్లి లో బోనాలే బోనాలు డప్పుల దరువులు యువకుల కేరింతలు. బోనాల పండుగ కొనసాగిం చడమైనది డప్పుల దరువుతో పోచమ్మ ఆలయాని ఘనంగా బోనాలతో బయలుదేరినారు. గల్లి గల్లి నా డబ్బులు మో తలు మోగుతూ ఆడుకుంటూ పాడుకుంటూజోగి శ్యామల ఎత్తిన బోనాలను తిలకించడానికి గ్రామంలోని మహిళలందరూ పోచమ్మ ఆలయానికి బయలు దేరినారు. దాన అంజయ్య అనసూయ వారి కుటుంబ సమేతంగా గత సంవత్సరం కూడా ఇది బోనాల పండుగ శుభ సందర్భంగా జోగిని శ్యామలను ఆహ్వానించి మౌనమిత్తి గ్రామంలోని ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉండి ఆడుకుంటూ పాడుకుంటూ గ్రామంలోని మహిళలందరికీ ఆదర్శంగా ఉండి బోనం ఎత్తుకొని పోచమ్మ గుడికి సమర్పించారు జోగినిశ్యామల ఆటలతో మహిళలందరూ అంగరంగ వైభవంగా ఆటలాడుతూ పోచమ్మ మందిరానికి చేరుకొని పోచమ్మ దగ్గరికి వెళ్లిగుడికి పూజలుచెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు బోనాల పండుగను అంగరంగ వైభవంతో సుఖ సంతోషాలతో జరుపుకొని కార్యక్రమాన్ని ముగించారు.

జిడికె టూ ఇంక్లైన్ లో గాయపడిన కార్మికుల ప్రమాదానికి కారుకుడైన అండర్ మేనేజర్ భరత్ పై చర్యలు తీసుకోవాలి....

–గని ప్రమాదం పై విచారణ జరుగుతోంది, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని జి.ఎం.హామి.....

–ఆందోళన విరమించిన కార్మికులు, గని లో దిగి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఏఐటియుసి నాయకులు....

రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ : సింగరేణి ఆర్జీ వన్ జిడికె 2వ ఇంక్లైన్ లో గత రెండు రోజుల క్రితం జరిగిన గని ప్రమాదంలో ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని, ఇట్టి ప్రమాదానికి కారుకుడైన అండర్ మేనేజర్ భరత్ పై చర్యలు తీసుకోవాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. సోమవారం జిడికె 2వ. ఇంక్లైన్ లో జరిగిన సమావేశంలో వారు కార్మికుల ను కలిసి అనంతరం మాట్లాడుతూ. ముగ్గురు కార్మికులు పని చేస్తున్న స్థలం ప్రమాదకరం గా ఉందని, మైనింగ్ సర్దార్ చెప్పిన వినిపించుకోకుండా అండర్ మేనేజర్ భరత్ బలవంతంగా పనులు చేపట్టడం వల్ల టాప్ కూలిందని, దీని వల్ల ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని వారు ఆరోపించారు. గని అధికారులు కొంత మంది యాజమాన్యం మెప్పుకోసం బొగ్గు ఉత్పత్తె ద్యేయంగా రక్షణ చర్యలు చేపట్టకుండా ,పని స్థలాల్లో కార్మికుల తో బలవంతంగా పనులు చేపిస్తున్నారని దీని వల్ల గనుల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం జరిగిన గని ప్రమాదం అండర్ మేనేజర్ భరత్ వల్లనే జరిగిందని ,కార్మికులంతా సోమవారం మొదటి షిఫ్ట్ లో గని పై ధర్నా నిర్వహించారని వారు పేర్కొన్నారు. ప్రమాదానికి కారుకుడైన అండర్ మేనేజర్ భరత్ ను సస్పెండ్ చేయాలని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి రక్షణ సూత్రాలు పాటించె విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భద్రతా లేని పని స్థలాల్లో కార్మికుల తో పనులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ. గని ప్రమాదం పై విచారణ జరుగుతోందని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాగా గని ప్రమాద స్థలాన్ని పరిశీలించేదుకు ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి నాయకులు సోహెల్, టూఏ పిట్ సెక్రటరీ నాగేంద్ర కుమార్ తో పాటు ఇంకా కొంత మంది గని లోకి దిగారని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి పిట్ కార్యదర్శి పర్లపెల్లి రామస్వామి, నాయకులు మిట్ట శంకర్, ఎస్ వెంకట్ రెడ్డి, రవి, పెద్దెల్లి శంకర్ తో పాటు ఆయా కార్మిక సంఘాల నాయకులు యాదగిరి సత్తయ్య, మాదాసు రాంమూర్తి, పి.రవి, వడ్డెపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టులో స్థిరంగా 17.81 టీఎంసీల నీటి నిల్వ.....

–ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 16,081 క్యూసెక్కుల ఇన్ ఫ్లో...

–నంది పంప్ హౌస్, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ద్వారా 16,081 క్యూసెక్కుల ఔట్ ఫ్లో...

–జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం జూలై 29 జనం రిపోర్టర్ :పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 16,081 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, నంది పంప్ హౌస్, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ద్వారా అదే స్థాయిలో నీటిని పంపిణీ చేస్తున్నామని, ఎల్లంపల్లి ప్రాజెక్టు లో స్థిరంగా 17.81 టీఎంసీల నీటి నిల్వ ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలం లోని ఎల్లంపల్లి రిజర్వాయర్ ను సందర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వస్తున్న వరద వివరాలు, ఔట్ ఫ్లో, ప్రాజెక్టులో నీటి నిల్వ తదితర అంశాల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి కడెం ప్రాజెక్టు నుంచి 8 వేల 203 క్యూసెక్కులు , స్థానిక క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 7 వేల 879 క్యూసెక్కులు మొత్తం 16 వెల 081 క్యూసెక్కుల వరద ఇన్ ఫ్లో వస్తుండగా, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కు 331 క్యూసెక్కుల నీటిని, నందీప్ పంప్ హౌస్ ద్వారా 15 వేల 750 క్యూసెక్కుల వరదను ఎత్తిపోస్తున్నామని, ప్రాజెక్టులో మొత్తం 17.81 టీఎంసీల నీటి నిల్వ స్థిరంగా ఉందని ,ఎల్లంపల్లి రిజర్వాయర్ 62 గేట్లు మూసి ఉన్నాయని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు దగ్గర అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

జూలై 30న. రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల.....
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :** రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు విడుదల చేస్తుందని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటల 45 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని, రైతులకు లక్షా 50 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు , ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శుభదిన్ భోజనం కార్యక్రమం రాచన్న గూడెం ఎంపీపీ స్కూల్ లో కూటమి ఆధ్వర్యంలో జరిగింది

జీలుగుమిల్లిజూలై 29 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు శుభదిన్ భోజన కార్యక్రమం కూటమి ఆధ్వర్యంలో జరిగింది ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు ఆదేశాల ప్రకారం గ్రామంలో శుభదిన్ భోజనం కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలను



సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ ప్రెసిడెంట్, గోడ పాటి వెంకటేశ్వరావు, వైస్ ప్రెసిడెంట్, కొప్పుల కార్తీక్, సెక్రెటరీ, గొడుగుల కిరణ్, మయి, వీరమల్ల శ్రీను, వీరంకి వెంకటేశ్వరరావు జనసేన మండల ప్రధాన కార్యదర్శి, టిడిపి మండల సెక్రెటరీ వనమా వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్, శివాజీ, పార్టీ సెక్రెటరీ, సురేష్, సీనియర్ నాయకులు నెట్టే నాగరాజు, బీసీ సెల్ ప్రెసిడెంట్, తోట పండు, సెక్రెటరీ వనమా రాజేష్, ఎస్టీ సెల్, బి రాజు, సెక్రటరీ రామకృష్ణ, తెలుగు యువత సెక్రటరీ పి.దాము సర్పంచ్ సున్నం వరలక్ష్మి, ఎంపిటిసి, కోసం ఉదయ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు

శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆదర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సాయం.....

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :** శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం గంగా నగర్ కు చెందిన జిల్లపల్లీ విజయ్, ఇద్దరు పిల్లలు, బార్యా, తల్లీ అందరు తనీ మీద ఆదారపడీ ఉండెవాల్లు. ఈరోజు అతను ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఇంటి పై కప్పు నుంచి కిందపడీ చేతులు, కాల్లు విరిగి మంచానికీ పరిమితైనాడు, తండ్రి భీమయ్య రెండు సంవత్సరాలు గా పక్షవాతానికి గురి అయి మంచంలోనె ఉంటున్నాడు. వారి కుటుంబం చాల ఇబ్బందులు పడుతున్నారని తెలిసీ ,శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ దాతలను కోరడం జరిగింది. శశికళ వారీ కొడుకు జ్ఞాపకార్థంగా 2000, కార్తీక్ 2000 ,చంద్రమౌళి 1000 అందించారు. మొత్తం 5000 రూపాయలు అందించడం జరిగింది. దాతలు, మనసున్న మారాజు లు ముందు కు వచ్చి వారీ కుటుంబ న్నీ ఆదుకోవాలీ అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థల బాధ్యులు, ఐత శివకుమార్, నీడ రమేష్, మద్దెల దినెష్, జక్కెన శ్రీలత, అనురాజ్, కంది సుజాత, నస్రీన్, మందల రమాదేవి, బిల్లా శ్రీదేవి, గాదం సరిత, బోగె లత, పిట్టల చంద్రకళ, కొప్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

అల్లూరి జిల్లా పరిషత్ హైస్కూల్లో శుభ దినం భోజనం కార్యక్రమం

రాజవొమ్మంగి, **జూలై 29 జనం రిపోర్టర్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహభోజనం పథకంతో పాటుగా శుభ దినం భోజన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహా ఉపాధ్యాయులు,విద్యాకమిటీ ఛైర్మెన్,సభ్యులు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సందర్భంగా అల్లూరి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శుభ దినం భోజన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంతో తొలి రోజు మా ఉపాధ్యాయ బృందంతో పాటుగా విద్యాకమిటీ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు భోజన సమయంలో స్వీట్లను ఏర్పాటు చేశామని తెలిపారు,అదేవిధంగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ఎవరైనా సరే వారి పుట్టినరోజు,పెళ్లిరోజు,ఏదైనా శుభ సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో శుభ దినం భోజనంలో విద్యార్థులకు దాతలు ఆసక్తి కలిగిన వారు ముందుకువచ్చి అల్పాహారం,స్వీట్స్,ఫ్రూట్స్,పాయసం,పోషక విలువలు కలిగిన ఇతర ఆహార పదార్థాలు విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఏర్పాటుచేయదలచిన వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులను గానీ ఉపాధ్యాయులను గానీ విద్యాకమీటీ సభ్యులను గానీ సంప్రదించి సంబధిత వెబ్ సైట్ "పిఎంపోషన్.ఏపి.జీవోవి.ఇన్" నందు నమోదు చేసుకుని జంక్ ఫుడ్,ఫాస్ట్ ఫుడ్ లు కాకుండా మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించి మాకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, విద్యా కమిటీ ఛైర్మెన్ వీరబాబు,సహ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు గంగాభవాని,ఆశా మేడం శాంతిప్రియ,శివకృష్ణ,బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు

మెడికల్ కళాశాలలో పని చేస్తున్న మహిళ కార్మికుల పై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి....
మహిళలు పై అసభ్యకరంగా ప్రవర్తిస్తే ప్రత్యక్ష దాడులు తప్పవు,హెచ్చరించిన మద్దెల దినేష్, ఏం. ఏ గౌస్ లు....

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :** గోదావరిఖనిలోని ప్రభుత్వ మెడికల్ కళశాలలో మహిళా కార్మికుల పై ఒక కీలక ఉద్యోగి ,లైంగిక వేధింపులకు పాల్ప డుతున్నారని వివిధ పత్రికలలో రావడం జరిగిందని, గత కొన్ని రోజులుగా ఔట్ సోర్సింగ్ మహిళ కార్మికులను లైంగికంగా సూపర్ వైజర్ వేధిస్తున్నారని ,ఆరోపణలు ఉన్నాయని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, ఏఐటియుసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఏం.ఏ గౌస్ లు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. ప్రభుత్వ మెడికల్ కళాశాల లో అవుట్ సోర్సింగ్కు సంబంధించి ఏజెన్సీలకు కాంట్రాక్టులు ఇచ్చారని, ఇక్కడ పని చేస్తున్న కొందరు మహిళా కార్మికులను ఒక సుపర్ వైజర్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి లైంగికంగా వేధిస్తున్నట్టు, కొంత కాలంగా ఆరోపణలు ఉన్నాయని, పనులు, మస్టర్ల పేర తమపై ఒత్తిడి తెస్తూ నానా రకాలుగా మహిళ కార్మికుల పట్ల బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారన్నారు. కామాంధునిగా అవతారం ఎత్తిన సూపర్ వైజర్ చెప్పిన విధంగా వినకపోతే పని స్థలాల్లో అవమాన పరిచే విధంగా, కించపరిచే మాటాలతో వేధింపులకు గురి చేస్తున్నాడని, ఇంత జరగుతున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సూపర్ వైజర్ చర్యల పట్ల సంబంధిత ఏజెన్సీ నిర్వాహకుల దృష్టికి కూడా సమస్య వెళ్లిన పట్టింపు లేదన్నారు. ఇంకా తాను ఓ ప్రాంతానికి చెందిన ఒక కీలక ప్రజా ప్రతినిధి సిఫార్సుతో పని చేస్తున్నానని, తనను ఎవరూ ఏమి చేయలేరంటూ విర్రవీగుతూ,బెదిరింపులకు గురి చేస్తున్నాడని కార్మికులు చెప్పడం గమనార్హం అన్నారు.పని స్థలాల్లో మహిళ కార్మికులపై లైంగిక వేధిం పులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఓ వైపు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన కానీ ఇలాంటి కామాంధులకు భయంలేదని విమర్శించారు. మహిళా కార్మికుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన సూపర్వైజర్ ను బహిరంగంగా శిక్షించాలని, ప్రిన్సిపాల్ వెంటనే కఠిన చర్యలు తీసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, గతంలో చిన్న చిన్న తప్పులు చేసిన వారిని ప్రిన్సిపల్ తొలగించడం బాధాకరమని, మరి ఇలాంటి కామపిశాచిలపై ఎలాంటి చర్యలు తీసుకుంటూరని ప్రిన్సిపాల్ ని వారు ప్రశ్నించారు. మహిళా కార్మికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన లైంగికంగా వేధించిన ప్రత్యక్ష దాడులు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.

దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ గారిని కలిసిన దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

దర్శి **జూలై 29 జనం రిపోర్టర్ :** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా బ్రహ్మ రెడ్డి ఈరోజు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఓకే అందించి దివ్యాంగుల సమస్యల మీద పలు అంశాల మీద చర్చించడం జరిగింది దివ్యాంగులకు నా వంతు సహాయం చేస్తామని ఎమ్మెల్యే గారు మాట ఇవ్వడం జరిగింది

ఏదవిధిగా పెన్షన్లు పంపిణీ
- మండల అభ్యిద్ధి అధికారి ఫణింద్ర

వి ఆర్ పురం,**జూలై 29 జనం రిపోర్టర్ :** యధావిధిగా పెన్షన్లు పంపిణీ జరుగుతుంది అని వీఆర్పురం మండల అభివృద్ధి అధికారి ఫణీంద్ర అన్నారు ఆదివారం వారి కార్యాలయంలో ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలో శబరి గోదావరి వరదల దృష్ట్యా అనేక అనేక ప్రాంతాల్లో తలదాచుకుంటున్న వరద బాధితులకు గత నెలలో ఇచ్చిన విధంగానే మండలంలోని సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ జరుగుతుందని అన్నారు. అందరికీ సకాలంలో పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు వరద భాదితులు ఎవరు అధర్యపడొద్దు ఎక్కడ ఉన్నా సచివాలయం సిబ్బంది తో సంప్రదిస్తే అందరికీ సకాలంలో పెన్షన్లు పంపిణీ జరుగుతుందని అన్నారు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారని మండలంలో మొత్తం 3721 పెన్షన్లు ఉండగా ఇందులో వృద్ధాప్య పెన్షన్లు 1650 వికలాంగులు పెన్షన్లు 350 వితంతు పెన్షన్లు 1400 డయాలసిస్ పెన్షన్లు 4 సింగిల్ ఉమెన్ పెన్షన్లు 41 అభయస్థం పెన్షన్లు 37 సికిల్ సెల్ ఎనీమియా పెన్షన్ 03 వీరందరికీ ఎప్పటి లాగానే పెన్షన్లను నెలలో మొదటి రోజున ప్రభుత్వ ఆదేశాలనుసారం పంపిణీ జరగాలని ఎంపీడీవో ఫణీంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు,

పెద్దపల్లి జిల్లా అంతర్గాం లో ఘనంగా జరుపుకున్న నూకాంబిక అమ్మవారి బోనాల పండుగ....

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద బోనాల పండుగ ను పునస్కరించుకొని మోర్ మోర్ మోడల్ అంగన్వాడి కేంద్రం టీచర్ పెండ్యాల విమల ఆధ్వర్యంలో... నూకాంబిక అమ్మవారి టెంపుల్ వద్ద బోనాలు వండి బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రం టీచర్స్ పిల్లలు వారి తల్లుల మధ్య బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పెండాల విమల మాట్లాడుతూ. ప్రతి ఏటా బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రం పిల్లలు తల్లులు వీరి మధ్య నిర్వహించడం జరుగుతుందని, అలాగే పిల్లలు తల్లులు ఎల్లవేళలా ఆ అమ్మవారి దయతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో విద్య వైద్య పరంగా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ నూకాంబిక అమ్మవారికి బోనం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, మోడల్ అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల, కమ్మల గాయత్రి ,కృష్ణకుమారి, కవితా, భారతి ,గోలివాడ సుజాత, ఉమా వతి, ఆశ వర్కర్లు పుష్ప ,శిరీష ,స్రవంతి ,బి కవిత ,కమిటీ సభ్యులు స్వాతి ,లావణ్య, కందుగుల సంతోషి, పద్మ ,వనమాల, తల్లులు పిల్లలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శుభదిన్ భోజనం కార్యక్రమం ఎంపీపీ స్కూల్ నందు కూటమి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది

టీ .నర్సాపురం **జూలై 29 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం మధ్యా హ్నంపూర్ గూడెం గ్రామంలో స్థానిక ఎంపీపీ స్కూల్ నందు శు భదినం భోజన కార్యక్రమం జరిగింది ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది , ఈ కార్యక్రమంలో పిల్లలకు అరటి పళ్ళు, స్వీట్స్, ఇవ్వడం జరిగింది, అలాగే పిల్లలతో పాటు, కూటమి నాయకులతోపాటు తల్లిదండ్రులు భోజనం చేశారు, ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు టీ .నర్సాపురం మండలంలోని మధ్యాహ్నం గూడెం గ్రామంలో ఎంపీటీసీ ఆళ్ల బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు పౌష్టికాహారం అందించడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు, ఎంపిటిసి ఆళ్ల బాలాజీ, వీరేశలింగం, సూర్య ప్రకాష్, రాజేష్, సుబ్బారావు, డాక్టర్ రాంబాబు, ప్రసాద్, పాల్ గొనాటం, కార్యకర్తలు పాల్గొన్నారు

బసంత నగర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిన, రోడ్డును ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు...

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :**రామగుండం నియోజకవర్గం బసంత నగర్ సమీపంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిన, రోడ్డును ప్రారంభి ంచకుండా కాలయాపన చేస్తున్న ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు వెంటనే రోడ్డును ప్రారంభించాలని గత వారం రోజుల క్రితం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి అక్కడి రోడ్డును పరిశీలించి, మైసమ్మ టెంపుల్ వద్ద తన కార్యకర్తలతో కొబ్బరికాయలు కొట్టి మాట్లాడడం జరిగిందని, గత ఎన్నో సంవత్సరాల కిందట సింగిల్ రోడ్ లో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని గతంలో ఆర్టీసీ బస్సు కూడా రోడ్డు పక్కన లోయలో పడిపోవడం జరిగిందని ,పలుమార్లు లారీలు, కార్లు ప్రమాదాల గురికావడం జరిగిందని ప్రమాదాలు జరగకుండా అక్కడ మైసమ్మ గుడి నిర్మించినప్పటినుండి కొంత ప్రమాదాలు తగ్గినప్పటికీ ,ఈ రాజీవ్ రహదారి పై నుండి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వాహనాలతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ ,ఛత్తీస్ గడ్ తదితర ప్రాంత వాహనాలతో రద్దీగా ఉంటుందని ఇట్టి రోడ్డు పై వాహనాలు పెరగడంతో సరిపోవడం లేదని, గత ప్రభుత్వం రోడ్డు నిర్మించి పూర్తి చేయడం జరిగిందని, అప్పుడు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ లో ప్రారంభం చేయలేకపోయారని, కానీ ఇప్పుడు గెలిచిన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు అనుకుంటే ఇప్పటివరకు ప్రారంభించలేదని, ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే రోడ్డు ప్రారంభించాలని ,ప్రజలు, కార్యకర్తలతో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు వెళుతుంటే కౌశిక హరి నీ హౌస్ అరెస్ట్ చేయడం ఈ అరెస్టు నిరసిస్తూ, కార్యకర్తలు ప్రజలు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకొని ప్రజల సౌకర్యార్థం రోడ్డును వెంటనే ప్రారంభించాలని, నిరసన తెలిపేందుకు వెళుతుంటే కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అసలు ఆ రోడ్డుపై నుండి వాహనాలు వెళ్లనివ్వడం లేదని నిరసన తెలుపుతుంటే వాహనాలను అడ్డుకుంటున్నారని అరెస్టు చేయడం ఎంతవరకు సబబు అని కౌశిక హరి అన్నారు.

"జలదిగ్బంధంలో గర్భిణీ". "అత్యవసర సహాయం అందించిన అధికారులు"

- అర్ధరాత్రి బోటి ఏర్పాటు చేసి కోతలగుట్ట పంపించిన అధికారులు
- నిండు వరద గోదావరిలో చిమ్మ చీకటి సాహసం మే
- ఎదురుగా ఏమి కనబడని పరిస్తితి, మరో ప్రక్క విద్యుత్ స్తంభాలు, ఇంకో పక్క జామాయిల్ తోటలను
- టార్చి లైట్ల వెలుగులో జీపీఎస్ లోకేష్ తో పడవ నడుపుతూ వెళ్లిన వైనం
- కోతులగుట్ట గ్రామానికి దాదాపు రెండు కిలో మీటర్లు దూరం
- అష్ట కష్టాలు పడి తీసుకొని వెళ్లిన ఎన్టీఆర్ ఎఫ్, పోలీసు సిబ్బంది

వి.ఆర్.పురం, **జూలై 29 జనం రిపోర్టర్ :** విఆర్ పురం గ్రామానికి చెందిన ముత్యాల దుర్గాభవాని అను గర్భిణీ మహిళకు రక్త స్రావం అవుతుందనీ, ఆదివారం రాత్రి రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. వైద్యశాలలోని వైద్యులు అనిల్ కుమార్, లక్ష్మి ప్రశాంతి ఇరువురు వైద్యులు ఆమెను పరీక్షించి, గర్భిణీ మహిళకు బీపీ తక్కువగా వుండటం, పరిస్తితి విషమంగా వుండటం గమనించిన వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. మండలం మొత్తం గోదావరి వరదలో జడిగ్భంధమై ఉంది, అర్ధరాత్రి అయింది మాములుగా ఎక్కడికైనా తరలించడానికి ఏ వాహనం దొరకని పరిస్తితి, గోదావరి వరదలు లేకపోతే మామూలుగా 108 వాహనం వస్తుంది. కానీ ఆపరిస్టితి ఇక్కడ లేదు, ఎందుకంటే చుట్టూ గోదావరి ఉంది. దీంతో ఆగర్భిణి మహిళను తరలించడానికి, వైద్యులకు పెద్ద సవాలుగా మారింది పరిస్తితి. వెంటనే వైద్యులు స్థానిక తహసీలదార్ ఎస్డి మౌలానా ఫాజిల్ కు గర్భిణీ మహిళ పరిస్తితి గురించి చెప్పారు. వెంటనే తహశీల్దార్ చింతూరు ఆర్టీవో ఆదేశాల మేరకు మహిళను తరలించడానికి, పడవ కోసం ఎంత ప్రయత్నించినా, ఎన్ని ఫోనులు చేసినా ఎవరు రాలేదు, ఆఖరికి వడ్డీ గూడెం గ్రామానికి చెందిన బోటు ఓనర్ వెంకన్న, శేఖర్ లు అర్ధరాత్రి అని కూడా చూడకుండా వారు మానవత్వంతో తమ పడవమీద గర్భిణీ మహిళను తీసుకువెళ్ళడానికి ఒప్పుకొని నాటు పడవను ధర్మతాళ్ళ గూడెం గ్రామం తీసుకొని వచ్చారు. దీంతో అధికారులు, వైద్యులు హాస్పటల్ వద్ద నున్న అంబులెన్స్ మీద ధర్మతాళ్ళ గూడెం వరకు తీసుకువెల్లారు. అక్కడి నుండి నిండు గోదావరి దాటి వెళ్ళటానికి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ పోలీసు బలగాల సహకారంతో లైఫ్ జాకెట్లు ధరించి, నాటు పడవపై ఆ గర్భిణీ మహిళను తీసుకొని నిండు వరద గోదావరిలో చిమ్మ చీకటి, ఎదురుగా ఏమి కనబడని పరిస్తితి, మరో ప్రక్క విద్యుత్ స్తంభాలు, ఇంకో పక్క జామాయిల్ తోటలను టార్చి లైట్ల వెలుగులో జీపీఎస్ లోకేష్ తో పడవను తీసుకొని కోతులగుట్ట గ్రామానికి దాదాపు రెండు కిలో మీటర్లు దూరం వరకు, అష్ట కష్టాలు పడి తీసుకొని వెళ్లారు. అక్కడి నుండి సిఐ రామారావు వెంటనే తమ పోలీసు సిబ్బంది సహకారంతో తన వాహనం మీద ఆ గర్భిణీ మహిళను కోతుల గుట్ట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, సిఐ కూడా తన మానవత్వాన్ని చాటు కున్నారు. కోతుల గుట్ట సిహెచ్సి లో డాక్టర్ శ్వేత గైనకాలజిస్ట్ ఆ గర్భిణీ మహిళకు రాత్రి అంతా తన పర్య వెక్షణలో వైద్యం అందించి, ఆమె పరిస్థితిని మెరుగు పరిచారు. సోమవారం ఉదయం బాధిత గర్భిణీ మహిళను కోతుల గుట్ట సిహెచ్సి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు బాధిత గర్భిణీ మహిళకు అక్కడి వైద్యులు రామన్ రావు, కోటిరెడ్డి, పుల్లయ్య, రచన ఈ డాక్టర్లు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. ఆమెకు ఆడపిల్లకు జన్మనిచ్చింది, తల్లి బిడ్డా క్షేమంగా ఉన్నారని చింతూరు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. మొత్తం మీద ఒక గర్భిణీ మహిళను నిండు గోదావరిలో నానా పాట్లు పడి కోతుల గుట్ట తరలించడానికి చేసిన ప్రతి ఒక్కరికీ మండల ప్రజలు ధన్యవాదములు తెలుపుతున్నారు.

బడ్జెట్‌లో తెలంగాణపై చిన్న చూపెందుకు?

2024-25 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి తెలంగాణకు 11వసారి కూడా తీవ్ర అన్యాయం చేశారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి "శుష్క వాగ్దానాలు,శూన్య హస్తాలు" చూపారు. ఈ సారి కూడా మోడీ సూచన మేరకు ఆర్థిక మంత్రి, తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ 'తెలంగాణ' అనే పదాన్ని కూడా తన 85 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించ లేదు. బీజేపీ గత పదేళ్లుగా అదే పనిగా ఇంత అన్యాయం చేస్తున్నా.. మన తెలంగాణ ప్రజలు మాత్రం బీజేపీకి ఓట్లు గుద్ది 8 పార్లమెంట్ సీట్లను కట్టబెట్టి ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు తలలు పట్టుకొని ఏం లాభం? మోడీకి మొదటి నుంచి వ్యక్తిగతంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఇష్టం లేదు. ఇప్పటికే రెండు మూడు సార్లు 'తల్లిని చంపి, బిడ్డను తీశారు' అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో అనేక సార్లు తెలంగాణ అభివృద్ధి పథకాలకు ఆర్థిక సహాయం చేయాలని గత ముఖ్య మంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి, మంత్రులు కేంద్రానికి అనేక వినతి పత్రాలు, విజ్ఞప్తులు చేశారు. కేంద్ర మంత్రులను కలిసి ప్రాధేయపడ్డారు. అయినా మోడీ ప్రభుత్వం వారి విజ్ఞప్తిని పెడచెవిన పెట్టింది.

కేవలం మంత్రి పదవులేనా..?

తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే తెలంగాణకు ఒరిగిందేమిటి? కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి కేంద్రంలో మంత్రి పదవులు దక్కాయి. తెలంగాణ ప్రజలకు ఏం దక్కింది? బడ్జెట్‌లో తమ రాష్ట్రాలకు జరిగిన అన్యాయానికి పంజాబ్ వాళ్లు గొంతెత్తారు. కర్ణాటక వాళ్లు కత్తులు దూశారు. బెంగాల్ వాళ్లు బెబ్బులులై గర్జించారు. కానీ తెలంగాణ బీజేపీ నాయకుల గొంతు సభ లోపల, బయటా పెగల్లేదు. వీరు అసమర్థులనీ, కనీసం పార్లమెంట్‌లో నోరు తెరవని వాజమ్మలనీ వారికి వారే రుజువు చేసుకున్నారు. వారికి తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలన్నా సోయి కూడా లేదు. 48 లక్షల కోట్ల పైచిలుకు బడ్జెట్‌లో 4 పైసలు కూడా నిర్మలమ్మ తెలంగాణకు విదిలించలేదు.

ఊతకర్రలకు ఊతం ఇచ్చి..

చంద్రబాబు, నితీష్ కుమార్ ఊత కాళ్లతో నిలబడిన బీజేపీ ప్రభుత్వం తరపున కృతజ్ఞతా పూర్వకంగా ప్రధాని మోడీ కేవలం తన కుర్చీని కాపాడుకొనేందుకు బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇతోధికంగా నిధులు పారించారు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ఈ బడ్జెట్‌లో పోలవరం నిర్మాణానికి హామీ లభిం చింది. రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చింది. ఉత్తరాంధ్ర, రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇస్తుంది. అలాగే బిహార్‌కు రహదారుల నిర్మాణానికి రూ. 26 వేల కోట్లు, పవర్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 21,400 కోట్లు, వరదల నివారణకు రూ.11,500 కోట్లు, గయాలో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి, అలాగే పర్యాటక కేంద్రంగా నలంద ప్రాంతం అభివృద్ధికి, కొత్త ఎయిర్ పోర్టులకు, వైద్య కాలేజీలకు బిహార్ రాష్ట్ర బడ్జెట్‌ను తలపించేలా కేంద్ర బడ్జెట్లో కేటాయింపులను ఈసారి నిర్మలమ్మ ప్రభుత్వం చేసింది. ఆ రాష్ట్రాల అభివృద్ధికి నిధులు ఇవ్వవలసిందే. మనకు అభ్యంతరం లేదు. వారిపై మనకు సోదర రాష్ట్రంగా అసూయ కూడా లేదు. కానీ రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణ కూడా ఉందనే విషయం మోడీ ప్రభుత్వానికి తెలియదా? తెలంగాణపై ఇంత చిన్న చూపు ఎందుకు?

ఉమ్మడి పోరుతో బీజేపీని ఓడించాలి!

తెలంగాణ పెండింగ్ సమస్యలు ఉదాహరణకు మూసీ రివర్ ఫ్రంట్, రీజనల్ రింగ్ రోడ్, మెట్రోరైల్, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్, ఐటీఐఆర్ వంటి సమస్యలపై కనీసం బడ్జెట్‌లో నిధులు కేటాయించే ప్రస్తావన ఎందుకు చేయలేదు? తెలంగాణపై ఇంత కక్ష దేనికి? ఈ బడ్జెట్‌లో ఎంతో కొంత నిధులు కేటాయిస్తే కేంద్రానికి పోయేదేముంది? అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉమ్మడిగా బీజేపీ పతనానికి ఏకం కావాలి. బీజేపీయేతర రాష్ట్రాలలో విపక్ష కూటమితో చేతులు కలిపి దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీని గెలవకుండా చూడాలి. మన బీజేపీ ఎంపీలకు తెలంగాణ నుంచి ఓట్లు, సీట్లు మాత్రమే కావాలి కానీ, వారికి తెలంగాణ అభి వృద్ధి అవసరం లేదు.?ఉంటే ప్రధానిని, ఆర్థిక మంత్రిని నిధుల కోసం ఎందుకు నిలదీయలేదు? ఇలాంటి నాయకులు మనకు ప్రతినిధులుగా ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే. అందుకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీని ఉమ్మడిగా ఎదిరించి చిత్తుచిత్తుగా ఓడించాలి.

అర్థిక సాయం అందించిన "ప్రతిభ" విద్యార్థులు

బడి నేర్పిన పాఠాలు-బాల్య మిత్రుని కుటుంబానికి భరోసాగా నిలిచాయి

చొప్పదండి,**జూలై 29 జనం రిపోర్టర్ :** వయసు,తరగతి తో సంబంధం లేకుండా మృతి చెందిన రాజు కుటుంబానికి తోటి మిత్రులు మేమున్నామంటూ అండగా నిలిచారు.చొప్పదండి పట్టణానికి చెందిన బుర్ర రాజు కుటుంబ పోషణ కోసం కిరాణా షాప్‌లో పని చేస్తు జీవనం కొనసాగించేవాడు.దుర్దరుష్ట వైశ్యత్తు బ్రెయిన్ ట్యూమర్ జబ్బుతో 20 రోజుల కిందట మరణిచడం జరిగింది.విషయం తెలుసుకుని ప్రతిభవిద్యానికేతన్ పాఠశాలలో చదువుకున్న మిత్రులు ముందుకొచ్చి ఎవరికి తోచినంతగా వారు ఆర్థిక సహాయం చేసి ఒకే పాఠశాల లో చదువుకున్న మనందరం ఒకే కుటుంబంలా కలిసుందాం అనే ఉద్దేశ్యంతో ముందుకొచ్చారు.కాగా చిన్ననాటి నుండీ పదవ తరగతి వరకు రాజుతో పాటు చదువుకున్న క్లాస్మేట్స్ అందరూ కలిసి రూ.70,000/- ,పాఠశాలకు చెందిన జూనియర్లు, సీనియర్లు అందరూ కలిసి రూ.28,300/-మరియు తన తోటి సహ స్నేహితులు, మానవత్వం కలిగిన ఇతరులు రూ.34000/-జమ చేసి సోమవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి మొత్తం డబ్బులు రూ.1,32,300/- పోస్ట్ ఆఫీస్ లో ఆడపిల్లల ఇద్దరి పేరు మీద ఒక్కొక్కరికి .66000/- రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది.దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి,ముందుకొచ్చిన "ప్రతిభా విద్యానికేతన్" ఉపాధ్యాయ బృందానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు రాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.ప్రతిభవిద్యానికేతన్ కి సంబంధంచిన ఉపాధ్యాయ బృందం పూదరి రాజయ్య,పొన్నాల శంకరయ్య,రాజు,ఆనందం,వెంకట్ రెడ్డి,మల్లేశం ,శ్రీనివాస్, అంజలి పలువురు స్పందించి విద్యార్థులందరినీ ప్రశంసించారు.ఇలాగే అందరూ కలిసికట్టుగా ఉండి ఆపదలో ఉన్న మిత్రులందరికీ అండగా నిలవాలని,ఎప్పటికి మీ అందరి యూనిటి ఇలాగే ఉండాలనీ ఆకాంక్షించారు.ఈ విషయంలో ప్రతి రూపాయి రాజు కుటుంబానికి చెందేలా చూసిన బత్తిని రంజిత్,జిట్ట కుమార్ తధితరులను అభినందించారు.

సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని సకాలంలో

ఉపాధి హామీ డబ్బులను కూలీలకు చెల్లించాలి. తిమ్మారెడ్డిపల్లి ఉపాధి కూలీ నరసింహులు..!!

వికారాబాద్ **జూలై 29 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ ఉపాధి హామీ పథకంలో కూలీలు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు రైతులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని బద్రి తెలిపారు. సందర్భంగా బద్రి మాట్లాడుతూ.... గ్రామాలలో ఉండే పేదవారు పేద రైతులు వేసవి కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా డబ్బులు పోగు చేసుకోవాలని ఉపాధి హామీ పనికి వెళితే ఆరు వారాల డబ్బులు పెండింగ్ లో ఉండటం ద్వారా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. వేసవికాలం అన్ని రోజులు ఎక్కడికి వెళ్లలేము కాబట్టి ఉపాధి హామీ పథకం ద్వారా కుటుంబ జీవన ఉపాధి పొందాలని వెళితే కొన్ని వారాల డబ్బులు ఇవ్వకపోవడం కుటుంబ ఆర్థికంగా కొన్ని ఇబ్బందులను ఎదురుకోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని కోరారు.

సునీతా విలియమ్స్ ఇప్పట్లో భూమిపైకి రాదా?

నాసా తాజాగా ఏం చెప్పింది? అసలు అంతరిక్షంలో ఏం జరుగుతోంది?



ఢిల్లీ: నెల రోజులకు పైగా అంతరిక్షంలో చిక్కుకున్న సునీతా విలియమ్స్‌కు సంబంధించిన ఒక అప్‌డేట్ వచ్చింది. నాసా చాలా నిరాశాజనకమైన వార్తని వినిపించింది. వ్యోమగాములు, బోయింగ్ క్యాప్సూల్ అంతరిక్ష కేంద్రానికి తిరిగి రావడానికి ఇంకా తేదీని నిర్ణయించలేదని నాసా తెలిపింది. సునీతా విలియమ్స్‌తో టెస్ట్ పైలట్ బుచ్ విల్మోర్ ఒక నెల కంటే ఎక్కువ కాలం పాటు అంతరిక్షంలో చిక్కుకున్నారు. ఈ నిరీక్షణ ఎంతకాలం కొనసాగుతుందనే విషయంపై ఎటువంటి నిర్ధారణ చేయలేదు. టెస్ట్ పైలట్ బుచ్ విల్మోర్, సునీతా విలియమ్స్‌తో కలిసి జూన్ 5వ తేదీన అంతరిక్షంలోకి వెళ్లాడు. వీరిద్దరూ వెళ్ళిన మిషన్ ఒక వారం మాత్రమే అంతరిక్షంలో ఉండాలి. కక్ష్యలో ఉన్న ల్యాబ్‌ను సందర్శించాలి. అయితే అంతరిక్ష నౌకలో హీలియం గ్యాస్ లీక్, థ్రస్టర్ల వైఫల్యం కారణంగా వీరిద్దరూ అక్కడ చిక్కుకుపోయారు. ఇప్పుడు తిరిగి భూమి మీదకు తీసుకొచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. టెస్ట్ పైలట్ బుచ్ విల్మోర్, సునీతా విలియమ్స్‌లు భూమి మీదకు తిరిగి తీసుకుని రావడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. లిఫ్ట్‌ఆఫ్ అయిన ఒక రోజు తర్వాత జూన్ 6న, క్యాప్సూల్ అంతరిక్ష కేంద్రానికి చేరుకోవడంతో ఐదు థ్రస్టర్‌లు విఫలమయ్యాయి. దీంతో వీరిద్దరూ అంతరిక్షంలో కూరుకుపోయి నెల రోజులైంది.

తిరిగి వచ్చే తేదీని చెప్పడానికి సిద్ధంగాలేని నాసా

బోయింగ్ క్యాప్సూల్ సమస్యలను తొలగించడం కోసం టెస్ట్ పైలట్ బుచ్ విల్మోర్, సునీతా విలియమ్స్ కలిసి తమ పనిని పూర్తి చేసే అంతరిక్షంలో ఉండవలసి ఉంటుందని నాసా అధికారులు తెలిపారు. నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ మాట్లాడుతూటెస్ట్ పైలట్ బుచ్ విల్మోర్, సునీతా విలియమ్స్ భూమికి తిరిగి వచ్చే తేదీకి సంబంధించి ఎటువంటి ప్రకటన చేయడానికి మిషన్ మేనేజర్లు ఇంకా సిద్ధంగా లేరని చెప్పారు. ఇంజనీర్లు గత వారం న్యూ మెక్సికో ఎడారిలో స్పేర్ థ్రస్టర్‌పై పరీక్షను పూర్తి చేశారు. డాకింగ్ సమయంలో ఏమి తప్పు జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. విచారణలో హీలియం లీక్, థ్రస్టర్ పేలవమైన సీల్ కారణంగా అన్ని సమస్యలు సంభవించాయని.. అయితే తర్వాత ఏమి చేయాలి అనే విషయంపై విచారణ జరుగుతోందని అధికారులు తెలిపారు.

ప్రైవేట్ కంపెనీలతో కలిసి పనిచేస్తున్న నాసా

బోయింగ్ కి చెందిన మార్క్ నప్పి మాట్లాడుతూ బృందం ఈ వారంలో స్పేస్ స్టేషన్‌లో డాక్ చేయబడినప్పుడు థ్రస్టర్‌ను పరీక్షిస్తుంది.. తద్వారా మరింత డేటాను సేకరించవచ్చని చెప్పారు. స్పేస్ షటిల్ పదవీ విరమణ చేసిన తర్వాత, నాసా బోయింగ్, స్పేష్ ఎక్స్ లకు బిలియన్ల డాలర్లు చెల్లించి వ్యోమగాములను అంతరిక్ష కేంద్రానికి తరలించడానికి ప్రైవేట్ కంపెనీలను నియ మించింది. బోయింగ్‌లో సిబ్బందితో ఇది మొదటి టెస్ట్ ఫ్లైట్, స్పేస్ఎక్స్ 2020 నుంచి వ్యోమగాములను తీసుకువెళుతోందని చెప్పారు.

కథలు కవితలు ఏకపాత్రాభినయాలు రాస్తూ

ప్రదర్శనలు ఇస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఇంజం సాంబశివరావు...

రామగుండం **జూలై 29 జనం రిపోర్టర్ :**స్థానిక గోదావరిఖని సాధారణ సింగరేణి మజ్దూర్ ఇంజం కొమురయ్య బిడ్డ ఇంజం సాంబశివరావు చిన్ననాటి నుండి చిన్న చిన్న కథలు, కవితలు, ఏకపాత్రాభినయాలు రాస్తూ స్వయంగా ప్రదర్శనలు ఇస్తూ, అందరి మన్ననలు పొందుతున్నా ఆయనా 6వ. తరగతిలో అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం స్వయంగా రాసుకొని, స్కూల్ డే లో ప్రదర్శించడం జరిగింది. మా స్కూల్ దేకు ప్రముఖ ఒగ్గు కథ కళాకారులు స్వర్గీయ మిద్దె రాములు ముఖ్యఅతిథిగా హాజరు కాగా, వారి మన్ననలను అందుకున్నారు. అదే అతని తొలి గొప్ప అవార్డు ఆయన ఆశీర్వాదమే. గీత రచనలపై మక్కువతో గీత రచనలు ఎంచుకొని దాదాపు 300 పైచిలుకు గీతాలను రాసి, వివిధ పాఠశాలల్లోని పిల్లలకు ఆయన రాసిన పాటలపై నృత్యాలు నేర్పుతూ ఉండేవాడూ .ఒక ప్రైవేటు టీచర్ గా చేస్తూ సొంత పాఠశాల ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతు ఉండేవాడు. తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలచిందని ఆ పాఠశాల కూతడా మూతపడింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న మొక్కవోని ధైర్యంతో కుటుంబాన్ని పోషించుకుంటూ, నేడు పిల్లలను పై చదువులు చదివించారు. ముగ్గురు పిల్లలలో ఇద్దరు సాఫ్టేర్ చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఆయనను ఎంతగా ఇబ్బంది పెట్టిన గీత రచనలు మర్చిపోకుండా ప్రవృత్తి గా మలుచుకుని, నేటికీ గీత రచనలు చేస్తూనే ఉన్నాడు ఆయన రాసిన గీతాలను మొదట ఆయన సహ ధర్మచారిని సుధారాణికి వినిపించి అందులో తప్పొప్పులను నివృత్తి చేసుకోవడానికి మ్యాజిక్ రాజాను అడుగుతుంటారు. తను కూడా ఏ సమయంలో ఫోన్ చేసిన తను సహృదయంతో ఆయన అనుమానాన్ని క్లియర్ చేసేవాడు ఆయన ఈ సాహిత్య ప్రయాణంలో ఎన్నో అవార్డులను, రివార్డ్స్ ను జాతీయ, అంతర్జాతీయంలో అందుకున్నారు. నేడు రేపు జరగబోయే ఆగస్టు 10, 11 తేదీలలో "నల్ల వజ్రం "కీర్తి పురస్కారాన్ని తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంఖ్య రాజేష్ అందించడం చాలా ఆనందంగా ఉంది ఈ అవార్డ్స్ అనేవి నా యొక్క బాధ్యతలను పెంచుతున్నాయని నా కలను కలంను గుర్తించి, ఇస్తున్న సంస్థల పెద్దలకు నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. తీసుకున్న అవార్డ్స్ కి నా రచనల ద్వారా న్యాయం చేస్తానని తెలియజేస్తున్నాను అని అన్నారు.

'వచ్చే 90 రోజుల్లో 30 వేల కొలువులు భర్తీ చేస్తాం..

జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే ఉద్యోగాలు' సీఎం రేవంత్

హైదరాబాద్,: తమ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అనుగుణంగానే ఉద్యోగ నియామకాలు చేబడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మొత్తం 31వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, రాబోయే 90 రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేశామని రేవంత్‌రెడ్డి అన్నారు. డీఎస్సీ ద్వారా 11వేల ఉపాధ్యాయ పోస్టులతోపాటు గ్రూప్-1, 2, 3 ఖాళీలతోపాటు ఇతర శాఖల్లోని పలు పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సంవత్సరం తిరిగే సరికల్లా 60 వేలకు పైగా నియామకాలు చేపట్టి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించబోతున్నామని ఆయన వివరించారు. ప్రతి ఉద్యోగాన్ని జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగానే భర్తీ చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ శిక్షణ సంస్థలో శుక్రవారం ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్.. 157 మంది డ్రైవర్ ఆపరేటర్లకు కొత్తగా నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. యువత ఏ ఆకాంక్షతో తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగులకు ఎదురుచూపులే మిగిలాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీరాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడం ఆరంభించింది. ఎల్బీ స్టేడియంలో ఒకేసారి 31వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు అందించాం. వారిలో 483 మంది ఫైర్‌మెన్ కూడా ఉన్నారు. వీరంతా ప్రస్తుతం శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లోకి వెళు న్నారని అన్నారు. అలాగే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తూ ప్రభుత్వంపై విశ్వాసం కల్పించామని అన్నారు. నిరుద్యోగ యువత నిరసనలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదన్నారు. మంత్రులందరూ అందుబాటులో ఉన్నారనీ.. నిరుద్యోగులు తమ సమ్యలను వారికి విజ్ఞప్తి చేయాలని కోరారు. అవి సహేతుకమైనవైతే తప్పకుండా పరిష్కరిస్తామని, మీ రేవంత్ అన్నగా మీ పట్ల నిబద్ధతతో పనిచేస్తానని సీఎం రేవంత్ అన్నారు.

బీఆర్ఎస్ విలీనంపై కోమటిరెడ్డి కామెంట్స్ వెనుక ఉన్న అర్థం ఏంటి?

హైదరాబాద్: బీఆర్ఎస్ చుట్టూ కాంగ్రెస్ మైండ్ గేమ్ నడుస్తోందా..? కాంగ్రెస్ నేతల కామెంట్స్ చూస్తుంటే అదే అనిపిస్తుంది. ఒకవైపు ఎమ్మెల్యేల జాయినింగ్స్‌తో బీఆర్ఎస్ఎల్ఎపీ.. కాంగ్రెస్‌లో విలీనం ఖాయమని చెప్తూనే.. మరోవైపు.. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కామెంట్స్ చేయడం ఆసక్తిగా మారుతోంది. ఇంతకీ.. బీఆర్ఎస్ విలీనంపై కోమటిరెడ్డి కామెంట్స్ వెనుక ఉన్న అర్థం ఏంటి?.. కాంగ్రెస్ మైండ్ గేమ్ విమర్శలను బీఆర్ఎస్ ఎలా తిప్పికొట్టబోతోందన్నదీ ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏకంగా 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. బీఆర్ఎస్ఎల్పీ విలీనం దిశగా హస్తం పార్టీ అడుగులు వేస్తోందనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. అయితే.. సరిగ్గా ఇలాంటి సమయంలోనే బీఆర్ఎస్ విలీనంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగినా మోదీ సర్కార్‌ను కేసీఆర్ ఎందుకు ప్రశ్నించలేదన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనానికి చర్చలు జరుగుతున్నాయనేదానికి ఇదే నిదర్శనమని చెప్పారు. బీజేపీలో విలీనానికి అడుగులు పడుతుండడంతోనే కేంద్రాన్ని కేసీఆర్ ఒక్క మాట అనడంలేదని ఆరోపించారు మంత్రి కోమటిరెడ్డి. వాస్తవానికి.. ఇప్పటికే 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా త్వరలోనే కాంగ్రెస్‌లో చేరతారని హస్తం పార్టీ నేతలు లీకులు ఇస్తున్నారు. దాంతో.. బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం ఖాయమనే సంకేతాలు ఇస్తున్నారు. బీఆర్ఎస్ఎల్పీ విలీనంపైనే పెద్దయెత్తున చర్చలు సాగుతుండడగా.. బీఆర్ఎస్ పార్టీ విలీనంపైనా తమకు పక్కా సమాచారం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన కామెంట్స్ ఆసక్తిగా మారుతున్నాయి. అంటే.. ఈ లెక్కన.. బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం అయితే.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కాబోతుందా అనే సందేహాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అటు.. కాంగ్రెస్ నేతల కామెంట్స్‌ను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కాంగ్రెస్ మైండ్‌గేమ్ విమర్శలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. మొత్తంగా.. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ ?విలీనం ఖాయమన్న కోమటిరెడ్డి కామెంట్స్ తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

ఉక్రెయిన్ పర్యటనకు మోదీ రెడీ..ఎప్పుడంటే..

న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌పై రష్యా 2022లో సైనిక చర్యకు దిగిన తర్వాత తొలిసారి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ లో పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెలలో ఆయన కీవ్ పర్యటనకు వెళ్లనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈనెల ఆరంభంలో మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించారు. ఉక్రెయిన్ జాతీయ దినోత్సవం ఆగస్టు 24న జరుగనున్నందున దాదాపు ఆ సమయానికి కాస్త అటూఇటూగా కీవ్‌లో మోదీ పర్యటించే అవకాశం ఉందని చెబుతున్నారు. నరేంద్ర మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడిమిర్ జెలెన్‌స్కీ ఇటీవల ఇటలీ వేదికగా జరిగిన జీ-7 శిఖరాగ సదస్సులో భాగంగా భేటీ అయ్యారు. దీనికి ముందు గత ఏడాది మేలో హీరోషిమాలో జరిగిన జీ-7 సమ్మిట్‌లోనూ ఉభయులూ కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు కూడా ప్రధాని మోదీ ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతియుత పరిష్కారానికి చర్చలు, దౌత్యమార్గమే పరిష్కారమని భారత్ మొదట్నించీ స్పష్టంగా చెబుతూ వస్తోంది. ఈ దిశగా అవసరమైన సహకారం అదించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన మోదీకి జెలెన్‌స్కీ ఫోన్ చేసి అభినందించారు. తమ దేశంలో పర్యటించాలని కూడా కోరారు. ఈ నేపథ్యంలో ఆగస్టు ద్వితీయార్ధంలో మోదీ ఉక్రెయిన్ పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, ఉక్రెయిన్ పర్యటన తర్వాత పోలాండ్‌లో కూడా మోదీ పర్యటించనున్నట్టు తెలుస్తోంది. నాలుగు దశాబ్దాల తర్వాత పోలాండ్‌లో ఒక భారత ప్రధాని పర్యటించనుండటం కూడే మొదటిసారి అవుతుంది.

మమతకు మద్దతుగా స్టాలిన్..
నీతి ఆయోగ్‌లో మైక్ కట్ చేయడంపై ధ్వజం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ మద్దతుగా నిలిచారు. శనివారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం మమత ప్రసంగిస్తుండగా మైక్ కట్ అయింది. దీంతో ఆమె సమావేశాన్ని వాకౌట్ చేసి బయటకు వచ్చేశారు. మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర సమస్యలపై మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని ఆరోపించారు. ఎన్డీయేతర ముఖ్యమంత్రుల్లో తానొక్కదాన్నే హాజరైతే.. కనీసం తనకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదని ధ్వజమెత్తారు. మమతకు తమిళనాడు సీఎం స్టాలిన్ మద్దతు నిలుస్తూ.. ఇదేనా సమాఖ్యవాదమంటే అని నిలదీశారు. ముఖ్యమంత్రి పట్ల వ్యవహరించే తీరు ఇదేనా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని చెప్పారు. శత్రువులుగా సంకీర్ణ ప్రభుత్వ భావించరాదని తెలిపారు. మమత మైక్ కట్ చేయడం కో ఆపరేటివ్ ఫెడరలిజమా? అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు చేశారు. ఒక ముఖ్యమంత్రిని ఇలాగేనా గౌరవించేంది.. ప్రతిపక్షాలు కూడా ప్రజాస్వామ్యంలో భాగమేనని బీజేపీ గుర్తించాలని హితవు పలికారు. వారిని శత్రువులుగా చూడకూడదన్నారు. కోఆపరేటివ్ ఫెడరలిజం మనుగడ సాగించాలంటే చర్చలకు అవకాశం ఉండాలని సూచించారు. భిన్నాభిప్రాయాలను గౌరవించాలని స్టాలిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే మమత వ్యాఖ్యలను కేంద్ర పెద్దలు తోసిపుచ్చారు. లంచ్ సమయం కావడంతో మైక్ కట్ చేశారని.. అనంతరం తిరిగి మమతకు సమయం ఉంటుందని చెప్పారు. అంతేతప్ప.. ఇందులో ఎలాంటి ఉద్దేశం లేదని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఈ సమావేశానికి ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ హాజరుకాకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.

హర్యానా అసెంబ్లీ పోరులో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ..
స్వల్ప తేడాతో కాంగ్రెస్ గెలుపు..

ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర, హర్యానా, జార?ండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ మూడు రాష్ట్రాల్లో గెలుపు ప్రస్తుతం బీజేపీ, ఇండియా కూటమికి చాలా కీలకంగా మారబోతోంది. లోక్‌సభ ఎన్నికల్లో సొంత మెజారిటీతో అధికారంలోకి రాలేకపోయిన బీజేపీ, ఈ మూడు రాష్ట్రాల్లో గెలిచి తమ పాలనకు తిరుగు లేదని నిరూపించుకోవాలని భావిస్తుండగా.. మరోవైపు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బీజేపీని ఎట్టిపరిస్థితుల్లో అధికారంలోకి రానీవకుండా అస్త్రశస్త్రాలను ఒడ్డుతోంది. ప్రస్తుతం హర్యానాలో బీజేపీ అధికారంలో ఉండగా, మహారాష్ట్రలో బీజేపీ కూటమి అధికారంలో ఉంది. జార?ండ్‌లో జేఎంఎం నేతృత్వంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం పాలిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హర్యానా ఎన్నికలపై పీపుల్స్ పల్స్ ఒపీనియన్ పోల్ విడుదలైంది. ఈ రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని అంచనా వేసింది. అయితే, స్వల్ప తేడాతో కాంగ్రెస్ అధికారం జేజిక్కించుకుంటుందని సర్వే అంచనా వేసింది. మొత్తం 90 స్థానాలు ఉన్న హర్యానాలో బీజేపీకి 34-39 స్థానాలు, కాంగ్రెస్‌కి 43-48 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. ప్రభుత్వం ఏర్పాటుకు 46 సీట్లు అవసరం. ఇండియన్ నేషనల్ లోక్ దళ్ మరియు జననాయక్ జనతా పార్టీ వంటి ప్రాంతీయ పార్టీలతో పాటు బహుజన్ సమాజ్ పార్టీ , ఆప్‌లు 3-8 సీట్లు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. 2019 హర్యానా ఎన్నికల్లో బీజేపీకి 40, కాంగ్రెస్‌కి 31, జేజేపీకి 10, ఐఎన్ఎల్డీ ఒక స్థానంలో విజయం సాధించాయి. బీజేపీ-జేజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, ఇటీవల వీరిద్దరి మధ్య పొత్తు కూలిపోయింది. పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్‌కి 44 శాతం, బీజేపీకి 41 శాతం ఓట్లు వస్తాయని అంచానా వేసింది. 2019లో 28 శాతం ఓట్లు కాంగ్రెస్‌కి రాగా, ఈ సారి దాని ఓట్ షేర్ 44 శాతానికి చేరుకుంటుందని, అలాగే బీజేపీకి 2019లో 36 శాతం రాగా, ఈ సారి 41 శాతానికి చేరుకుంటుందని అంచనా. జాట్‌లు, దళితులు కాంగ్రెస్‌కి మద్దతుగా నిలుస్తున్నారని సర్వే తెలిపింది. ఓబీసీలలో బీజేపీకి మద్దతు తగ్గిపోయిందని, ఓబీసీని సీఎంగా నియమించాలన్న వ్యూహం ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చని సర్వే సూచిస్తోంది. వ్యవసాయం, అగ్నివీర్ పథకం, నిరుద్యోగం ఎన్నికలపై ప్రభావం చూపించే అంశాలుగా మారాయి. అయితే, ఎన్నికలకు మరింత సమయం ఉండటంతో ఆలోగా బీజేపీ తన ప్రదర్శనను మెరుగుపరుచుకుంటే మళ్లీ అధికారం చేపట్టవచ్చని అభిప్రాయపడింది.

ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద మళ్లీ రెండో ప్రమాద హెచ్చరిక జారీ

గోదావరి మరోసారి ఉగ్రరూపం దాల్చింది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి వరద ప్రవాహం తగ్గుతూ మళ్లీ పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మళ్లీ రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. రెండు రోజులుగా తగ్గు ముఖం పట్టిన గోదావరి వరద ఉధృతి మళ్లీ క్రమేపీ పెరుగుతుంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద నీటిమట్టం 13.75 అడుగులకు నీటిమట్టం పెరగడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీ నుండి సుమారు 13 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ముఖ్యంగా, భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. రాష్ట్రంతో పాటుగా పైనుంచి వరద నీరు వస్తుండటంతో నీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతుంది. అప్రమత్తమైన అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు హెచ్చరికలను జారీ చేస్తూ, లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరిగింది. శుక్రవారం రాత్రి వరకు తగ్గుముఖం పట్టిన వరద ప్రవాహం.. తెల్లారే సరికి ఒక్కసారిగా పెరిగింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో పాటుగా, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద నీటిమట్టం పెరుగుతుందని అధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద మధ్యాహ్నం 3 గంటలక నీటి మట్టం 52.8 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53 అడుగులకు పెరిగితే అధికారులు చివరి మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. శుక్రవారం రాత్రి 9 గంటలకు గోదావరి నీటిమట్టం 48 అడుగులు దాటి ప్రవహించటంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం, ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండడంతో వరద నీటిలోకి ప్రవేశించవద్దని అధికారులు సూచించారు.

ప్రజావాణి - మా పరిపాలనా బాణీ

నా తెలంగాణ కోటి రతనాల వీణ' దాశరథి శతజయంతి సంవత్సరంలో ఆ మహాకవిని స్మరిస్తూ ఆయన మాటలని అక్షర సత్యాలుగా మార్చాలనే తలంపుతో 2024- 25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. ప్రజావాణి తమ పాలనకు బాణిగా భావించి ప్రజాపాలన అందించే కృత నిశ్చయంతో 2024-25 పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్‌ని ప్రతిపాదించారు. సంక్షేమం అభివృద్ధి సమతుల్యతతో అదనపు రాబడి రాబట్టే విధంగా రానున్న రోజుల్లో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి కోసం పటిష్టమైన పునాదులను రూపొందించే దిశగా ఈ బడ్జెట్ రూపొందించడమైనది. రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తామని చెబుతున్న కొత్త ప్రభుత్వం అందుకు తగ్గట్లుగానే సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు, సంక్షేమ పథకాలకు అత్యధిక నిధులు కేటాయించింది. ఇతర ప్రాధాన్య రంగా లకూ పెద్దపీట వేసింది. గ్రామీణాభివృద్ధి - పంచాయతీరాజ్ శాఖ, సాగు నీటి పారుదల, విద్యుత్ శాఖలకు కేటాయింపుల్లో ప్రాధాన్యమిచ్చింది.

హల ధారికి సిరి ధార

గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది సొంత భూములు లేని రైతు కూలీలు. వాళ్లు రైతు కూలీలుగా జీవనం గడుపుతున్నారని, వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తలచిన తెలంగాణ ప్రభుత్వం రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేలు ఆర్థిక సాయం అందించాలని బడ్జెట్‌లో నిర్ణయించింది. ఇప్పటికే అన్నదాతల కోసం రైతుభరోసా స్కీంను తీసుకువస్తున్నామని ఈ స్కీమ్ ద్వారా ప్రతి ఏడాది రైతులకు ఎకరాకు రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే రూ. 2లక్షల రుణమాఫీ కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు కూడా సాయం అందించనున్నారు. లక్ష ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా బడ్జెట్‌లో నిర్దేశించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో చేరి దీని ద్వారా అన్నదాతలకు రైతు బీమాను వర్తింపజేయాలని నిర్ణయించారు. అయితే, ఈ బీమా యోజన కింద రైతులు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది.

నగరాభివృద్ధి కోసం..

ప్రజా రవాణ వ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రస్తుతం మూడు ట్రాఫిక్ కారిడార్లలో ఆందుబాటులో ఉన్న మెట్రో సౌకర్యం మెట్రో మొదటి దశలో కలిగిన అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం రెండో దశ ప్రతిపాదనలను సమీక్షించి, వాటిని సవరించి, కొత్త ప్రతిపాదనలను రూపొందించనుంది. వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతో పాటు నగరంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 78.4 కి.మీ. పొడవు ఉన్న ఐదు ఎక్స్‌టెండెడ్ కారిడార్లను రూ.24,042 కోట్లతో అభివృద్ధి పరుస్తుందని తెలిపారు. మెట్రో రైలును పాత నగరానికి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేయనున్నారు. నాగోల్-ఎల్.బి నగర్-చంద్రాయణగుట్ట స్టేషన్లను ఇంటర్ చేంజ్ స్టేషన్లగా అభివృద్ధి చేయాలని మియాపూర్ నుండి పటాన్ చెరువుకు, ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలని కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ మెట్రో రూ.100 కోట్లు, హైదరాబాద్ మెట్రోరైల్‌కు రూ.500 కోట్లు, పాతబస్తీ మెట్రోకు రూ.500 కోట్లు కేటాయించారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు నగరం చుట్టూ ఉన్న పలు ప్రాంతాలను అనుసంధానం చేయ టంతో హైదరాబాద్ నగరాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఇందులో భాగంగా ఉత్తర ప్రాంతంలోని 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి-తూప్రాన్ - గజ్వేల్ - చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాం తంలోని 189 కి.మీ.ల పొడవున్న చౌటుప్పల్ -షాద్‌నగర్-సంగారెడ్డి రోడ్డును, జాతీయ రహదారులుగా ప్రకటించడానికి వీలుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు వల్ల ఓఆర్ఆర్‌కు ఆర్ఆర్ఆర్‌కు మధ్య పలు పరిశ్రమలు, వాణిజ్య సేవలు, రవాణా పార్కులు మొదలైనవి అభివృద్ధి చెందుతాయి.

హైదరాబాద్‌కి భారీ కేటాయింపులు..

హైదరాబాద్ మహానగర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. తద్వారా రాబోయే కాలంలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. హైదరాబాద్ నగరాభివృద్ధికి ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున 10వేల కోట్ల రూపాయలు కేటాయించింది. జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు, హెచ్ఎండీఏ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ. 500 కోట్లు, తాగునీరు, మురుగునీటి వ్యవస్థను మెరుగుపర్చేందుకు జలమండలికి రూ. 3,385 కోట్లు, హైడ్రాకు రూ. 200 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధిపై సర్కార్ దృష్టి పెట్టింది. లండన్ థెమ్స్ నదిలా మూసీ నదిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో బడ్జెట్‌లో కేటాయింపులు జరిపారు. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టాలనే తలంపుతో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాపాలనను మరింత సమర్థవంతంగా పారదర్శకంగా కొనసాగటానికి తద్వారా అన్ని వర్గాల వారికి సరైన చేయూత నివ్వడానికి దోహదం కాగలదు.

పద్దులపై సుద్దులు

మెరిసేదంతా బంగారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే. పాలకుల విధానాలు, వారు చెప్పే మాటలకు ఇది సరిగ్గా సరిపోతుంది. గత పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడి అయినా.. ఇప్పటి పాలన అయినా ఇందుకు మినహాయింపేమీ కాదు. ఇంకా చెప్పాలంటే దశాబ్దకాలంగా దేశాన్ని ఏలుతూ మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు చిల్లి గవ్వ కూడా ఇవ్వని మోడీ సర్కార్కు పైసామెత నూటికి రెండొందలపాళ్లు అతుకుతుంది. బడ్జెట్ అనేది కేవలం అంకెల సమాహారం కాదు.. అది మన విలువల, ఆశల వ్యక్తీకరణ కూడా' 2024 -25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టిన సందర్భంగా విత్తమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్య ఇది. నిజవే ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం జరిగిందని తెలం గాణ ప్రజలు భావించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే స్వరాష్ట్రం ఏర్పాటైంది. పదేండ్ల కాలం గడిచిపోయింది. మరి నిజంగా ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాయా? అని ఎవరికి వారు ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. నియామకాలకు సంబంధించి అనేకానేక అక్రమాలు, అవకతవకలు చోటు చేసుకోవటంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువత గులాబీ పార్టీని ఇంటికి సాగనంపింది. నీళ్ల విషయంలో జరిగిన గోల్మాల్ అంతా కాళేశ్వరం నుంచి అసెంబ్లీ దాకా వరదై తాకింది. ఇప్పుడు మనం బడ్జెట్ ఊపులో ఉన్నాం కాబట్టి నిధుల గురించి లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసర ముంది. బడ్జెట్ను ప్రతిపాదించిన ప్రభుత్వ విధానాలను, దాంట్లో ఏమీ లేదంటూ కొట్టిపారేసిన ప్రతిపక్ష నేతల తీరునూ ప్రశ్నించాల్సిన ఆవశ్యకత ఉంది. గత పదేండ్ల కాలంలో ఉన్నతాధికారులు చెప్పినా వినకుండా మనది ధనిక రాష్ట్రం, మిగులు రాష్ట్రమంటూ ఊదరగొట్టిన గులాబీ బాస్ ఆఖరికి సుమారుగా ఏడు లక్షల కోట్ల అప్పును మన నెత్తిన పెట్టిపోయారు. వాటికి వడ్డీల రూపంలో నెలకు మరో రూ.18 వేల కోట్లను అంటగట్టారు. సుమారు రూ.40 వేల కోట్ల మేర వివిధ రంగాలు, శాఖలకు బకాయిలు పేరుకుపోతే వాటి గురించి కిమ్మనకుండా 'మీ సావు మీరు చావండం'టూ 'కారు' దిగి నెమ్మదిగా జారుకున్నారు. ఇప్పుడదే 'కారు సారు' ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో 'ఠాఠ్.. బడ్జెట్ లేదు, గిడ్జెట్ లేదు.. ఇదంతా పొలిటికల్ స్పీచ్, ఒట్టి గ్యాస్, అంతా ట్రాష్' అంటూ శాసనసభ మీడియా పాయింట్ వేదికగా ఒంటికాలి మీద శివాలెత్తారు. ఒకవైపు ఆర్థిక మంత్రి సభలో పద్దును ప్రతిపాదిస్తుండగానే, ఆయన చదవటం పూర్తి కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా మాజీ సీఎం ఈ విధంగా 'మీడియా పాయింటెక్కటం' చూసి రాజకీయ విశ్లేషకులు విస్తుపోతున్నారు. గతంలో ఇదే తరహాలో అప్పటి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నేతలు మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారు. వారిని అడుగు కూడా ముందుకు కదలనీయకుండా ఆపేశారు. ఈ నియమాలన్నీ ఈనాటి ప్రతిపక్ష నేతకు తెల్వదా..? ఇవన్నీ ఒక ఎత్తయితే బడ్జెట్ను చీల్చి చెండాడుతాం, విశ్వరూపం చూపిస్తాం, ప్రళయ గర్జన చేస్తామంటూ సినిమాల్లో బాలయ్యబాబులా డైలాగులు కొట్టటం మరీ విడ్డూరం. సుదీర్ఘ అనుభవమున్న రాజకీయ నాయకుడిగా, పదేండ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా బడ్జెట్లోని అంశాలను శాస్త్రీయంగా, సహేతుకంగా, అర్థవంతంగా వివరించి, ప్రభుత్వ డొల్లతనాన్ని బయటపెట్టాల్సిన పెద్ద మనిషి బాహుబలి డైలాగులు కొడితే ఏం లాభం? ఇక్కడ కావాల్సింది విశ్వరూపాలు, ప్రళయ గర్జనలు కాదు.. అర్థవంతమైన చర్చలు, సమస్యలకు పరిష్కారాలు. ఇక పద్దును ప్రవేశపెట్టిన సర్కారేమీ తక్కువేం తినలేదు. వివిధ రంగాలకు కేటాయింపులు భారీగానే ఉన్నా, ఖర్చు ఏ మేరకు ఉంటుందోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వివిధ వర్గ, ప్రజాసంఘాలు తమ తమ రంగాలకు కేటాయింపుల పట్ల పెదవి విరవడమే కాదు, ఆందోళనలకు పిలుపునివ్వటం గమనార్హం. ఏకకాలంలో రుణమాఫీ చేస్తాం, రైతుబంధు(భరోసా)ను పెంచుతాం, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకూ ఆర్థిక సాయమందిస్తాం, పింఛన్లను రూ.4వేలకు పెంచుతామంటూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గట్టిగానే మాటలు చెప్పింది. కానీ భట్టి గారి బడ్జెట్ ప్రసంగంలో మాత్రం ఆయా అంశాలకు కేటాయింపులు సరిగా లేకపోవటం గమనార్హం. పైగా అప్పులు, వాటికి వడ్డీలు, పేరుకు పోయిన బకాయిలు, కొత్త పథకాలకు నిధుల గురించి అడిగితే'ఏం చెయ్య మంటారు మరి..?' అంటూ ఉప ముఖ్యమంత్రి ఉసూరుమంటూ సమాధాన మివ్వటం ఆశ్చర్యకరమే. పదేండ్ల తెలంగాణ ఆర్థిక స్థితి గతులు, రుణ భారాల గురించి తెలుసుకోకుండానే కాంగ్రెస్ నేతలు ఇబ్బడి ముబ్బడిగా హామీలు ఇచ్చారని భావించాలా? అంటూ జనం బుగ్గలు నొక్కుకుంటున్నారు. గులాబీ, హస్తం పార్టీల తీరిలా ఉంటే ఢిల్లీ గద్దెనెక్కిన కమలనాథుల రీతి మరీ దుర్మార్గంగా ఉంది. 'చిన్నప్పుడు చింతకాయలమ్మి బతికినోడు, పెద్దయ్యాక ఆ కాయలేంటి వంకరటింకరగా ఉన్నాయంటూ' వంకలు పెట్టాడంట. ఆ తరహాలో దేశాన్ని అప్పుల ఊబిలో దింపి, జనంపై ఆర్థిక భారాలు మోపి, ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతూ, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలంటూ ఊదరగొట్టి, వాటి సంగతే మరిచిన బీజేపీ నేతలు బండి సంజరు, కిషన్రెడ్డి, ఏలేటి మహేశ్వరరెడ్డి రాష్ట్ర బడ్జెట్పై విశ్లేషణలు చేస్తూ విరుచుకుపడటం గురివింద చందంగా ఉంది. అందుకే సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చెప్పినట్టు 'నేతా నహీ.. నీతి బదలావో' అంటే నేతలను కాదు, వారి విధానాలను మార్చాలి. తెలంగాణ కొంగు బంగారం సింగరేణి రక్షణకు సీపీఐ(ఎం) సన్నద్ధమవడం దాంట్లో భాగమే.

ఆర్టీఐని బతకనివ్వరా...!

విధాన నిర్ణయాలపై అనవసర గోప్యత పాటించటం, నిజాలు రాబట్టే ప్రయత్నాలకు పాతరేయటం ప్రజాస్వామ్యానికి చేటు తెస్తుంది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పుట్టి దాదాపు రెండు దశాబ్దాలు గడిచింది. లోటుపాట్లు సరిదిద్దుకుంటూ మరింత పదునెక్కాల్సిన ఆ చట్టం కాస్తా ప్రభుత్వాల పుణ్యమా అని నానాటికీ నీరుగారుతోంది. తాజాగా ఆ చట్టం తమకు వర్తించదంటూ జవాబిచ్చి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ జాబితాలో చేరింది. షోపూర్ జిల్లా కునోలో ఉన్న వన్యప్రాణి సంరక్షణకేంద్రం, మాందసార్ జిల్లాలో నెలకొల్పబోయే మరో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల గురించి, ముఖ్యంగా చిరుతల సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి సమాచారం కావాలంటూ అడిగిన సమాచార హక్కు కార్యకర్త అజయ్ దూబేకు కళ్లు తిరిగి కింద పడేలా ప్రభుత్వ అటవీ విభాగం సమాధానమిచ్చింది. అలాంటి సమాచారం వెల్లడిస్తే దేశ భద్రతకూ, సార్వభౌమత్వానికీ ముప్పు ఏర్పడుతుందట. దేశ సమగ్రత, వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతింటాయట. వేరే దేశంతో సంబంధాలు కూడా దెబ్బతినవచ్చట. కాబట్టి చట్టంలోని సెక్షన్ 8(1)(ఏ) ప్రకారం ఇవ్వడం కుదర దట. ఒక చిరుత కూన కాలికి కట్టు కట్టినట్టున్న ఫొటో చూసి మొన్న ఫిబ్రవరిలో పులుల జాతీయ సంరక్షణ ప్రాధికార సంస్థకు దూబే ఫిర్యాదు చేశాడు. ఎట్టకేలకు అటవీశాఖ స్పందించింది. కానీ ఆ సమాచారం వెల్లడిస్తే మిన్ను విరిగి మీదపడుతుందన్న స్థాయిలో సమాధానమిచ్చింది. ప్రభుత్వాల పనితీరుపై అవధుల్లేని సమాచారం పౌరులకు లభ్యమైనప్పుడే ప్రజాస్వామ్యానికి పునాదిగా భావించే స్వేచ్ఛ, సమానత్వాలు సాధించుకోవటం, వాటిని కాపాడుకోవటం సాధ్యమవు తుందని జగజ్జేత అలెగ్జాండర్‌కు గురువైన గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ చెబుతాడు. అరిస్టాటిల్ క్రీస్తు పూర్వం రెండో శతాబ్దినాటివాడు. సమాచారం ఇవ్వటానికి ససేమిరా అంటున్న మన ప్రభుత్వాలు మానసికంగా తాము ఏకాలంలో ఉండిపోయామో తెలుసుకోవటం ఉత్తమం. ఇప్పుడే కాదు... 2005లో ఆర్టీఐ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడే దేశభద్రత పేరు చెప్పి 22 సంస్థలకు మినహాయింపు ఇచ్చి దాని స్ఫూర్తిని దెబ్బతీశారు. తర్వాత కాలంలో ఆ జాబితా పెరుగుతూ పోయింది. ఆర్టీఐ పరిధి లోకి రాబోమని వాదించే వ్యవస్థలు, విభాగాలు ఎక్కువవుతున్నాయి. రాజకీయ పార్టీలు మొదలు కొని న్యాయవ్యవస్థ వరకూ ఇందులో ఎవరూ తక్కువ తినలేదు. పారదర్శకత తమవల్ల కాదని అందరికందరూ నిర్మొహమాటంగా చెబుతున్నారు. అసలు ఏ సమాచారమైనా కోరితే 30 రోజుల్లో దాన్ని అందజేయాలని ఆర్టీఐ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. అది ఎక్కడా అమలవుతున్న దాఖలా లేదు. అప్పీల్ కోసం వెళ్తే అక్కడ మరో కథ. చాలా రాష్ట్రాల్లో సమాచార కమిషనర్లు, ఇతర సిబ్బంది తగినంతమంది ఉండటం లేదు. కొన్నిచోట్ల ప్రధాన కమిషనర్ర జాడలేదు. అయిదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ల, కమిషనర్ల పదవీకాలం, వారి జీతభత్యాలు, సర్వీసు నిబంధనలు రూపొందించే నిర్ణయాధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ ఆర్టీఐకి సవర ణలు తెచ్చింది. ఈ సవరణలు సహజంగానే సమాచార కమిషన్ వ్యవస్థల స్వయంప్రతిపత్తిని దెబ్బ తీశాయి. పార్లమెంటులో తగిన సంఖ్యాబలం ఉన్నది కనుక చట్ట సవరణలకు సులభంగానే ఆమోదం లభించ